WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శనివారం 12 జులై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 194
పేజీలు: 08 | వెల: రూ.2:00



## నాన్ ఇమ్మిగ్రేషన్ వీసాల ఫీజు పెంపు

**16 వేల నుండి 40 వేలకు పెంపు**
**డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం**
**భారతీయ విద్యార్థులపై పడనున్న భారం**

న్యూఢిల్లీ,జులై 11(సాక్ష్యం): అమెరికా వెళ్లాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం షాకిచ్చింది. వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు యాక్ట్ కింద నాన్-ఇమిగ్రేషన్

మిగతా 2 లో..



## ఇంజినీరింగ్ కాలేజీలకు హైకోర్టులో ఎదురుదెబ్బ

**ఫీజులు పెంపూకు అనుమతి ఇవ్వని ధర్మాసనం**

హైదరాబాద్,జూలై11(సాక్ష్యం): ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలకు హైకోర్టులో చుక్కెదురైంది. ఫీజులు పెంచుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఆయా కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఫీజుల పెంపు కోసం ఇచ్చిన వినతులపై తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ)

మిగతా 2 లో..



### భారత్-అమెరికా మధ్య సంబంధాలు మరింత..

# బలోపేతమవ్వాలి

## 2035 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

- ఒక్కటిగా ఉంటే.. మరింత పటిష్ఠంగా ఎదగగలం
- సైనిక విన్యాసాలు, అంతరిక్ష పరిశోధనలో సహకారం
- స్నేహపూర్వక బలమైన సంబంధాలు కలిగి ఉండాలి
- అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి
- ఘనంగా 249వ అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హైదరాబాద్,జూలై11(సాక్ష్యం): హైదరాబాద్‌లో జరిగిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాజ్ కృష్ణ హోటల్‌లో 249వ అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం, అమెరికా మధ్య దౌత్య సంబంధాలు 1947లో ప్రారంభమై నేటి వరకు రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, విద్య, సాంకేతిక రంగాల్లో మరింత దృఢంగా మారాయని అన్నారు. ఈ వేడుకలో భారత్-అమెరికా స్నేహ సంబంధాలను గుర్తు చేస్తూ, రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. "అమెరికా సంయుక్త రాష్ట్రాలకు స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ప్రపంచం పూర్తిగా

మిగతా 2 లో..



# తప్పులతడక

## 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్

- కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పులతడక
- విమర్శలు గుప్పించిన మాజీమంత్రి హరీష్‌రావు
- మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్‌రావు
- కేబినెట్ నిర్ణయాలు..అసెంబ్లీ ఆమోదించిన వివరాలు అందచేత



హైదరాబాద్,జూలై11(సాక్ష్యం): కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ

మిగతా 3 లో..

### యూనివర్సిటీల్లో పెత్తనానికి

# కేంద్రం యత్నం

## రోహిత వేములను అడ్డుకున్న వారికి అందలం

- బెదిరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు బిజెపి పదవి
- దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు
- తెలంగాణలో సమర్థంగా ప్రభుత్వ పనితీరు
- అంతా కలసి ముందుకు సాగుతున్నాం: డిప్యూటీ సీఎం భట్టి



న్యూఢిల్లీ,జూలై11(సాక్ష్యం): హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు దిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో

మిగతా 2 లో..

## రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తాం

- ప్రతి మండలానికి లైసెన్స్‌డు సర్వేయర్లు
- ప్రతి రెవెన్యూ గ్రామానికి జీపీవో నియమిస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి




హైదరాబాద్,జూలై11(సాక్ష్యం): రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పంచాయతీ అధికారిని (జీపీవో), ప్రతి మండలానికి భూ విస్తీర్ణాన్ని బట్టి నాలుగు నుంచి ఆరు మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు నియమించనున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా శిక్షణ పొందిన సర్వేయర్లకు ఈ నెల 27న అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జేఎన్‌టియు ఆధ్వర్యంలో 28, 29 తేదీల్లో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఫలితాలను ఆగస్టు 12న ప్రకటిస్తారు. అర్హత సాధించిన అభ్యర్థులకు 40 రోజుల అప్రెంటిస్ శిక్షణ ఉంటుందని తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించగా 10 వేల మంది అభ్యర్థులు స్పందించారు. వీరిలో మే 26 నుంచి మొదటి విడతగా 7 వేల మందికి శిక్షణ

మిగతా 3 లో..

### ఎగువ ప్రాంతాల్లో

# కురుస్తున్న వర్షాలు

- గోదావరి నదిలో పెరుగుతోన్న నీటిమట్టం
- భద్రాచలం వద్ద 33 అడుగులకు చేరిక
- మరోరెండు రోజులు భారీ వర్షాలు..
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్,జూలై11(సాక్ష్యం): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శుక్రవారం ఉదయానికి గోదావరి నీటిమట్టం 33.5 అడుగుల వద్దకు చేరి ప్రవహిస్తోంది. నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలుపుతున్నారు. గోదావరి నదిలో స్నానమాచరించే భక్తులు లోతుకు వెళ్లకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. గోదావరి ప్రవాహం పెరిగితే భద్రాచలం పట్టణంలోకి వరద నీరు రాకుండా సహాయక చర్యల్లో భాగంగా స్లూయిజుల వద్ద ఇసుక బస్తాలను సిద్ధం చేశారు. వరద నీరు పెరుగుతున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. గోదావరి నీటిమట్టం 43 అడుగులకు చేరితే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేయనున్నారు. భద్రాచలంలోని స్నానఘట్టాల కింది వైపు మునగడంతో పూజా సామగ్రిని విక్రయించే చిరు వ్యాపారులు తమ దుకాణాలను కరకట్టపైకి చేరవేశారు. శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చిన భక్తులు పుణ్యస్నానాలను

మిగతా 2 లో..



## ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదం

- పార్టీకి రాజీనామాను ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు
- హిందుత్వ రక్షణకే బీజేపీలో చేరా
- పదవి ఆశించి రాజీనానామా చేయలేదు
- చివరిశ్వాస వరకు హిందుత్వకోసం పోరాడుతా
- ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పష్టీకరణ

హైదరాబాద్,జులై 11(సాక్ష్యం): గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భాజపా అధిష్ఠానం ఆమోదించింది. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక విషయంలో అలిగిన రాజాసింగ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి

మిగతా 3 లో..



# సంపాదకీయం

## మానవ వనరుల వినియోగంలో వైఫల్యం!

జనాభా పెరుగుదల అన్నది అభివృద్ధికి సూచిక కానేకాదు. జనాభా వల్ల వనరులు తగ్గుతాయి. ఆర్థిక భారం పడుతుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో జనాభా వల్ల ఖజానాపై అత్యధిక భారం పడుతుంది. ఎందుకంటే వీరందరికి పెన్షన్లు ఇవ్వాలి.కిలోరూపాయి బియ్యం పథకం అమలు చేయాలి. ఇంట్లో ఎందరు ఉంటే అంతమందికి బియ్యం ఇవ్వాలి. ఎందరుంటే అంతమందికి పెన్షన్లు ఇవ్వాలి. వీరుమాత్రం దర్జాగా ప్రభుత్వ పథకాలతో కాలక్షేపం చేస్తూ బలాదూర్‌గా తిరుగుతున్నారు. ఇప్పటికే ఏ రంగంలోనయినా కూలీల కొరత తీవ్రంగా ఉంది. జనాభా ఉన్నాకూలీలు దొరకని దేశం ఒక్క భారత్ మాత్రమే అయివుంటుంది. జనాభాను ఉపయోగించి వస్తూత్పత్తి చేసి, ఎగుమతులు చేయడం ద్వారా పటిష్ట ఆర్థిక విధానాలు అమలు చేసే ప్రణాళికలు భారత దేశంలోని ప్రభుత్వాల వద్ద లేవు. చైనాలాంటి దేశాలు అధిక జనాభాను కూడా ఆర్థిక ఉత్పత్తికి కేంద్రాలుగా ఉపయోగించుకుంటున్నాయి. ప్రజలందరికి పని కల్పించి, వారితో వస్తూత్పత్తిని ప్రోత్సహిస్తున్నారు. దాంతో విదేశాలకు ఎగుమతులు పెంచి ఆర్థికంగా బలపడుతున్నారు. కానీ భారత్‌లో అది సాధ్యం కావడం లేదు. ఇప్పటికే వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. పనులు చేసేందుకు ఎవ్వరూ ముందుకురావడంలేదు. పనిచేయకున్నా పస్తులుండే పరిస్థితులు లేవు. ఎందుకంటే ప్రభుత్వం ఏదోరకంగా ఏదో ఒక పథకంతో ఆదుకుంటోంది. లేదా రాజకీయ పార్టీల జెండాలు మోస్తే వారే మందు, బిర్యానీలు సరఫరా చేస్తుంటారు. ఇలా మానవవనరులను వృధా చేసుకుంటున్న ఏకైక దేశం భారత్ మాత్రమేనని చెప్పడంలో వెనకాడాల్సిన పనిలేదు. దీనికంతటికీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం. ఉచిత పథకాలతో ప్రజలను సోమరులుగా తయారు చేస్తున్నారు. అందువల్ల వారు పనిచయడానికి ఇష్టపడడం లేదు. ప్రభుత్వ పథకాలు ఏవేవి వస్తున్నాయో లెక్కలు కట్టి మరీ రాబట్టు కుంటున్నారు. దీంతో వారు కాయకష్టం చేయడానికి ఇష్టపడడం లేదు. భారతదేశంలో 140 కోట్ల జనాభా ఉన్నా ప్రతిరంగంలోనూ కార్మికుల కొరత ఉంది. అందరూ వైట్ కాలర్జాబ్‌లే చేయాలనుకుంటున్నారు. స్వయం ఉపాధి రంగాలపై శ్రద్ద చూపడం లేదు. ఆయా రంగాలకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాలు ఉండడం లేదు. ఉదాహరణకు కోళ్ల పెంపకానికి డిమాండ్ ఉంది. అలాగే పాడిపరిశ్రమకునిత్యం డిమాండ్ ఉంది. గొర్రెలు, చేపల పెంపకానికి కూడా డిమాండం ఉంది. ఈ రంగాల్లో స్వయం సమృద్దితో ఉపాధి పొందవచ్చు. కానీ యువత అందుకు సిద్దంగా లేదు. ఈ క్రమంలో జనాభా పెరగాలని రష్యా లాంటి దేశాలు ఆరాటపడు తున్నాయి. భారత్ లాంటి దేశాలు వద్దు బాబోయం అంటున్నాయి. కొన్ని దేశాలు ఇప్పటికే అధిక జనాభాతో సతమతమవుతూ..జనాభా నియంత్రణ చర్యలు పాటిస్తున్నాయి. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణను కఠినంగా అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు ఆ నిబంధనను సడలిస్తున్నాయి. భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల పరిస్థితులు కూడా ఇలాగే ఉన్నాయి. జనాభా పెరగాలని ఎపి సిఎం చంద్రబాబు లాంటి వారు కోరుకుంటున్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఇప్పటికీ జనాభా నియంత్రణకు ప్రాధాన్యమిస్తుండగా, దక్షిణాదికి చెందిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు జనాభా పెరుగుదలను ప్రోత్సహించే దిశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో జనాభా అనేది ప్రధాన సమస్య కాదని, ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళికలు లేకపోవడమే అసలు కారణమని తెలుస్తున్నది. జనాభా పెరగాలంటున్న చంద్రబాబు లాంటి వారివద్ద సరైన ప్రణాళికలు లేవు. ఉన్న జనాభాను ఎలా వినియోగించుకోవాలో తెలియదు. ఇప్పటికే ఖజానా భారంగా మారినా ఊరూరా పెన్షన్ల పంపిణీని జాతరలా కొనసాగి స్తున్నారు. ఇదంతా కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేస్తున్నదే తప్ప మరోటి కాదు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొని, సరైన ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే దేశంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు. వస్తూత్పత్తని పెంచవచ్చు. వ్యవసాయక దేశమైన భారత్‌లో తిండిగింజలను పండించవచ్చు. వనరులను ఉపయోగించుకుని వ్యవసాయంలో ఆర్థిక విప్లవం తీసుకుని రావచ్చు. కానీ ఇలా ఆలోచన చేసే నేతలు దేశంలో లేరు. 140 కోట్ల జనాభాతో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానంలో ఉండగా, చైనా రెండో స్థానంలో ఉన్నది. జనాభా పెరుగుదల సమస్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణంపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది. వనరులను దెబ్బతీస్తుంది. పర్యావరణ విధ్వంసానికి కారణం అవుతుంది. అయితే సమర్థవంత మైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించవచ్చు. జనాభాను ఉపయోగించుకోవడం అన్నది నేతల సమర్థతకు పరీక్ష లాంటిది. అధిక జనాభా ఉన్నా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో అభివృద్ధిపథంలో దూసుకు పోతున్నాయి. అందుకు చైనా మన కళ్లముందు కనిపిస్తున్న ఉదాహరణ. అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. ప్రపంచంలో జనసాంద్రత పరంగా సింగపూర్ మూడో స్థానంలో ఉంది. ఈ దేశ వైశాల్యం 719.9 చదరపు కిలోమీటర్లు కాగా, చదరపు కిలోమీటర్‌కు 8,595 మంది నివసిస్తున్నారు. అధిక ఆర్థిక వృద్ధి, అత్యుత్తమ గృహనిర్మాణం, ఆరోగ్య సేవలతో ప్రపంచంలోనే ఈ దేశం అగ్రగామిగా ఉంది. జనసాంద్రత పరంగా చైనా ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని అమలు చేసి, దాదాపు 40 కోట్ల జనాభాను నియంత్రించింది. ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన ఆ దేశం జనాభా వనరులను సమర్థవంతం గా ఉపయోగించింది. ఫలితంగా చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగింది. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే భారతదేశంలో 35 ఏళ్లలోపు యువ జనాభా 65 శాతం ఉంది. ఈ జనాభాను పనివిధానంలోకి మారిస్తే అద్భుతాలు సాధించవచ్చు. ఇది సరైన ప్రణాళికతో ఆర్థిక వృద్ధికి దోహదపడు తుంది. ఎగుమతి ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. అయితే ఇప్పటి వరకు ఏ రాష్ట్రం లేదా కేంద్రం ఇలాంటి ఆలోచనలు చేయలేదు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధానం కనుక అటువైపే ప్రణాళికలు ఉంటున్నాయి. ఈ దుస్థితి పోవాలంటే జనాభాను తగ్గించుకోక తప్పదు.

### భారత్-అమెరికా మధ్య సంబంధాలు మరింత..

# బలోపేతమవ్వాలి

మొదటిపేజీ తరువాయి..

మారిపోయింది. అమెరికా ప్రపంచం ముందు అనేక సానుకూల అంశాలను ఆవిష్కరించింది. ముఖ్యంగా ప్రజాస్వామ్యానికి మార్గదర్శిగా, నిరంతరం ఆవిష్కరణలను అందించడమనే రెండు అంశాల్లో అమెరికా ప్రపంచ దృక్కోణాన్ని మార్చింది. ఓటమిని ఎప్పుడూ అంగీకరించని స్ఫూర్తి అమెరికాది. ఎల్లప్పుడూ బలమైన దేశంగా, అనేక అంశాల్లో ఒక సానుకూల మార్గంలో పరిష్కారాలను చూపగలిగింది" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "తెలంగాణ స్ఫూర్తి కూడా అమెరికా స్ఫూర్తికి ఎంతో సారూప్యత ఉంది. స్నేహాన్ని కోరుకోవడం, బంధాన్ని మరింత పటిష్టపరుచుకోవడం తెలంగాణ ప్రత్యేకత. 2008లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి నేతృత్వంలోని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం ఏర్పాటైంది. భారతదేశంతో దౌత్యపరమైన సంబంధాలను మెరుగుపరుచుకోవడంలో అమెరికా ఎంతో నిబద్ధతను ప్రదర్శించింది. అమెరికాతో తెలుగు ప్రజలకు ఉన్న స్నేహపూర్వకమైన బంధం ఎంతో బలమైంది.

అమెరికాలో తెలుగు భాష వేగంగా అభివృద్ధి చెందుతోంది" అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. "హైదరాబాద్ కాన్సూల్ జనరల్ శ్రీమతి జెన్నిఫర్ లార్సన్ గారు రెండు సంస్కృతుల మధ్య, ప్రజల మధ్య వాణిజ్యపరమైన సంబంధాలను పటిష్టపరచడంలో... ఇరు దేశాల మధ్య బలమైన వారధిగా నిలుస్తున్నారు. ఐటీ, ఫార్మా, డిఫెన్స్, మాన్యుఫాక్చరింగ్, ఏరోస్పేస్ వంటి రంగాలకు చెందిన దాదాపు 200 అమెరికా కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా ప్రస్తుతం పనిచేస్తున్నాయి. ఎంతో మంది విద్యార్థులు తమ కలలను నెరవేర్చుకోవడానికి ఇక్కడి నుంచి అమెరికా వెళుతున్నారు. అమెరికా – తెలంగాణల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత మెరుగుపరచడానికి మేం ప్రయత్నిస్తున్నాం. తెలంగాణను 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా... 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి తెలంగాణ రైజింగ్ దార్శనికతకు కట్టుబడి మా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇందుకు మాకు అమెరికన్ల మద్దతు కావాలి" అని సీఎం రేవంత్ అన్నారు. "జాతీయ స్థాయిలో పరస్పర విశ్వాసం, విలువల ఆధారంగా అమెరికా – భారత్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోంది. వ్యాపార, వాణిజ్య రంగాలు, పెట్టుబడులు, ప్రజాస్వామ్యాన్ని విస్తృతం చేయడం, ప్రపంచ శాంతిని నెలకొల్పడం వంటి లక్ష్యాలతో స్నేహపూర్వక బలమైన సంబంధాలు కలిగి ఉండాలని ఇరు దేశాలు కోరుకుంటున్నాయి. ముఖ్యంగా సైనిక విన్యాసాలు, అంతరిక్ష పరిశోధనలో సహకారం..సాంకేతిక రంగంలో పెట్టుబడులకు సంబంధించిన వాణిజ్యంలో ఇరు దేశాలు రికార్డు నెలకొల్పాయి. హైదరాబాద్‌లో మరింత పురోభివృద్ధి సాధించాలని, అమెరికాలోని అత్యుత్తమైన వాటిని తెలంగాణకు తీసుకొస్తారని నేను ఆశిస్తున్నా. ఈ వేడుకలకు థీమ్‌గా నిర్దేశించినట్టుగా చెప్పాలంటే.. ఒక్కటిగా ఉంటే.. మరింత పటిష్టంగా.. ఎదగగలమని నేను విశ్వసిస్తున్నా" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### యూనివర్సిటీల్లో పెత్తనానికి

# కేంద్రం యత్నం

మొదటిపేజీ తరువాయి..

రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ– యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ– వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ– సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు–ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై



పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ– నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుషీల్ కుమార్కు ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు– అయన వ్యాఖ్యానించారు. తెలంగాణలో సమర్థంగా ప్రభుత్వ పనితీరు ఉందని, పథకాల అమలు సాగుతోందని తెలంగాణ డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సిఎం రేవంత్ సహా మంత్రులంతా టీమ్ వర్క్ చేస్తున్నారని అన్నారు. కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ అంటూ ఏమీ లేదని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసి టీం వర్క్ చేస్తున్నామని చెప్పారు. దిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి నేతల మాటలు మితిమీరి పోయాయి. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు.. జనాల్లోకి వెళ్లడం లేదు. రూ. రెండు లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది మా ప్రభుత్వ విధాన నిర్ణయం. రేషన్‌కార్డు ఆధారంగానే రుణమాఫీ చేశాం. సన్నం బియ్యం సక్సెస్ అయ్యింది. గతంలా పక్కదారి పట్టడం లేదు. ఉచిత బస్సుకు మహిళల నుంచి మంచి స్పందన ఉంది. మరో 3వేల బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఫోర్త్ సిటీ– పనులు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతుంది. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుంది. దీనికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుంది. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశం లేదు. సిగాచీ ప్రమాదంపై విచారణకు ఆదేశించాం. ఇటీ–వల జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ తీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు' అని భట్టి విక్రమార్క తెలిపారు.

## నాన్ ఇమ్మిగ్రేషన్ వీసాల ఫీజు పెంపు

మొదటిపేజీ తరువాయి..

వీసాల ఫీజును పెంచింది. ఈ ఫీజును రూ. 26 వేలకు పెంచింది. అమెరికా వెళ్లాలనుకునే భారతీయులకు కూడా ఈ ఫీజు వర్తిస్తుంది. అమెరికా పర్యటనకు, ఉన్నత విద్యకు, ఉద్యోగం కోసం వెళితే ఈ ఫీజును చెల్లించవలసి ఉంటుంది. టూరిస్ట్ వీసా ఫీజును రూ. 16 వేల నుంచి రూ. 40 వేలకు పెంచింది. యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లను చెల్లించవలసి ఉంటుంది. అంటే రూ. 21,400 చెల్లించాలి. ఈ మొత్తాన్ని వెనక్కి ఇవ్వరు. దీనికి అదనంగా సర్‌ఛార్జీని వసూలు చేస్తారు. వీసా జారీ చేసే సమయంలో ఈ మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.బీ1, బీ2 (టూరిస్ట్ అండ్ బిజినెస్ వీసాలు), ఎఫ్ అండ్ ఎం (విద్యార్థి వీసాలు), హెచ్1బీ (వర్క్ వీసా), జే (ఎక్స్‌చేంజ్ విజిటర్ వీసా) వీసాలకు ఈ మొత్తం చెల్లించవలసి ఉంటుంది. డిప్లొమాటిక్ వీసా కలిగిన వారికి మాత్రం దీని నుంచి మినహాయింపు ఇచ్చింది. విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, పర్యాటకులు, వ్యాపారం కోసం ప్రయాణాలు చేసే వారిపై ఈ ఫీజుల ప్రభావం పడనుంది. బీ2 టూరిస్ట్ వీసా ఖర్చు ప్రస్తుతం రూ. 15 వేలుగా ఉంటే, ఇప్పుడు అదనంగా ఇంటిగ్రిటీ ఫీజు కింద రూ. 21 వేలు చెల్లించవలసి ఉంటుంది. దీంతో మొత్తం ఖర్చు రూ.35 వేలు దాటుతుంది. హెచ్1బీ వీసా ధర ఇప్పటి వరకు స్వల్పంగా ఉంది. కానీ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ప్రకారం భారీగా పెరిగింది. ఇదిలా ఉండగా, వీసా ఇంటిగ్రిటీ ఫీజును కొన్ని సందర్భాలలో వెనక్కి ఇస్తారు. వీసా హోల్డర్ అమెరికాలో ఉన్న సమయంలో ఇమ్మిగ్రేషన్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే తిరిగి ఇస్తారు. అలాగే ఐ-94 గడువు ముగియడానికి ఐదు రోజుల కంటే ముందుగా అమెరికాను విడిచి వెళ్లిన వారికి కూడా చెల్లిస్తారు.ఈ వీసా ఫీజుల పెంపు 2026 సంవత్సరం నుంచి అమలులోకి రానుంది.

## ఇంజినీరింగ్ కాలేజీలకు హైకోర్టులో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఆరు వారాల్లో నిర్ణయం తీసుకొని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయంపైనే ఫీజుల పెంపు ఆధారపడి ఉంటుందని ఉన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పింది. ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల పెంపునకు సంబంధించి ఏటా ఓ తంతు నడుస్తోందంటూ టీఏఎఫ్ ఆర్‌సీ తీరుపై గురువారం విచారణ సందర్భంగా హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఏటా కాలేజీలు ఫీజుల పెంపునకు ప్రతిపాదనలు చేయడం, కౌన్సెలింగ్ పూర్తయి అడ్మిషన్‌లు చేపట్టేదాకా దానిపై టీఏఎఫ్ఆర్‌సీ సిఫారసులు చేయకపోవడం, కాలేజీలు కోర్టును ఆశ్రయించడం అన్నది ప్రతి ఏటా కొనసాగుతోందని హైకోర్టు వ్యాఖ్యానించింది.ఇంజినీరింగ్ కాలేజీల్లో గత బ్లాక్ పీరియడ్ ఫీజులే ఈ విద్యాసంవత్సరానికి వర్తిస్తాయంటూ జారీ చేసిన జీవో 26ను సవాల్ చేస్తూ గురునానక్, గోకరాజు రంగరాజు కాలేజీలతో పాటు సుమారు 11 కళాశాలలు గురువారం లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టి మూడేళ్లకోసారి కాలేజీలను పరిశీలించి, పెంపుపై నిర్ణయం తీసుకోలేకపోవడం సరికాదని అన్నారు. డిసెంబరులో ప్రతిపాదనలు వస్తే జూన్ వరకు నిర్ణయం తీసుకోలేదన్నారు. 15 మంది సభ్యులదాకా ఉన్న కమిటీ నిర్ణయంలో జాప్యమెందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఏఎఫ్ఆర్‌సీపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదని, కౌన్సెలింగ్ పూర్తయ్యాక పిటిషన్‌లు వేయడం ఏంటని కాలేజీలను ప్రశ్నించారు.కళాశాలల తరపున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ, గత డిసెంబరులో ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. మార్చిలో కమిటీ సమావేశమైందని తెలిపారు.



అందులో తమ ప్రతిపాదనలు ఆమోదించిందని, దీనికి రిజిస్టర్‌లో నమోదు చేసిన వివరాలే నిదర్శనమని పేర్కొన్నారు.టీఏఎఫ్ఆర్‌సీ తరఫు సీనియర్ న్యాయవాది పి. శ్రీరఘురాం వాదనలు వినిపిస్తూ కాలేజీలు 5000 పేజీలతో ప్రతిపాదనలు సమర్పించాయని వివరించారు. వీటిని పరిశీలించడానికి సమయం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో గత బ్లాక్ పీరియడ్‌లో వసూలు చేసిన మొత్తాన్నే ఈ ఏడాదికి సిఫారసు చేసిందని తెలిపారు.ప్రభుత్వం తరపున రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, కాలేజీల్లో కొన్ని గత ఏడాది కంటే సుమారు 70 నుంచి 90 శాతం పెంపు అడుగుతున్నాయని అన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫీజులు పెంచుకోవడానికి టీఏఎఫ్ఆర్‌సీకి తప్పుడు లెక్కలు అందించిన ఇంజినీరింగ్ కళాశాలలపై కేసులు పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. విద్యా వ్యాపారాన్ని నియంత్రించాలని, పాత ఫీజులతోనే కౌన్సెలింగ్ ప్రారంభించాలని చెప్పారు.

## ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

ఆచరించారు. స్నానఘట్టాల దగ్గర గజ ఈతగాళ్ల బృందాన్ని ఉంచారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకోవడానికి వీలుగా లాంచీలు, పడవలను సిద్ధం చేశారు.ఎగువ ప్రాంతం నుంచి వరద కొనసాగుతుండడంతో సాగర్ జలాశయ నీటిమట్టం కూడా పెరుగుతోంది. మొత్తం నీటి మట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 544 అడుగులకు చేరింది. నాగార్జున సాగర్ జలశయం నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 197.61 టీఎంసీలుగా ఉంది. ఎగువ నుండి శ్రీశైలం జలాశయం నుండి సాగర్ జలశయానికి లక్షా 24 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుంది. నీటిమట్టం క్రమంగా పెరుగుతూ ప్రధాన ఆనకట్ట ఎడమ వైపు ఉన్న మట్టి కట్టను నీళ్లు తాకాయి. శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి 3,146 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 1,500 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తుండగా శ్రీశైలం ప్రధాన ఆనకట్ట నుంచి నుంచి లక్షా 16 వేల 757 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.10 అడుగులకు చేరి ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తూ జలకళను సంతరించుకుంది.దావరి నదిపై కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహంతో నీటి మట్టం పెరుగుతోంది. ఎగువనున్న మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు అక్కడి నుంచి తరలివస్తున్న వరద ప్రవాహంతో కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద అద్భుతమైన జలకళ ఉట్టిపడుతోంది. గోదావరి, ప్రాణహిత నదులు కలిసి పరవళ్లు తొక్కుతున్నాయి. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద 6.9 మీటర్ల ఎత్తు మేర వరద ప్రవహిస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజికి వరద ప్రవాహం పెరిగింది. మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాక్‌లో పియర్స్ కుంగినప్పటి నుంచి పూర్తి స్థాయిలో గేట్లను ఎత్తే ఉంచుతున్నారు. దీంతో వచ్చిన నీరు వచ్చినట్లుగా కిందకు వెళుతోంది. అంటే 85 గేట్లు ఎత్తి దాదాపుగా లక్షా 11 వేల 600 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.అన్నదాతలు వర్షాల కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. జూన్ నెలలో విస్తారంగా కురవాల్సిన వర్షాలు ఈ సంవత్సరం మేలోనే కురిశాయి.



జూన్‌లో లోటు వర్షపాతమే నమోదైంది. దీంతో రైతన్నల ఆశలు అన్ని జులై నెల మీదనే పెట్టుకున్నారు. వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటున్నారు. మరోవైపు తెలంగాణలో ఋతుపవనాల ప్రవేశించే ముందు హైదరాబాద్ తో పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు పడ్డాయి. ఆ తర్వాత తెలంగాణ, ఏపీ సహా అన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయి. మరోవైపు కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురుస్తోన్న భారీ వర్షాలతో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లోని నీటీ ప్రాజెక్టులు నిండు కుండలను తలిపిస్తున్నాయి. ముఖ్యంగా కృష్ణా బేసిన్ లోని ఉన్న జలాశయాలు నిండిపోయాయి. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణ పూర్ ప్రాజెక్టులు నిండాయి. అటు తెలంగాణ, ఏపీలో ని సుంకేశుల, జూరాల, ఆపై శ్రీశైలం ప్రాజెక్టులు పూర్తి స్థాయి నీటి మట్టంతో కళ కళలాడుతున్నాయి. దీంతో శ్రీశైలం గేట్లను ఓపెన్ చేసి నీటిని దిగువకు విడుదల చేసారు. అటు శ్రీశైలం, జూరాల ప్రాజెక్ట్ ల్లో జలవిద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నారు. అయితే మధ్య కొన్ని రోజులు తెలంగాణలో పొడి వాతావరణం నెలకొంది. కొన్ని ఏరియాల్లో రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. ఇపుడు వారి ఎదురు చూపులు ఫలించబోతున్నాయి. తెలుగు రాష్ట్రాలకు మరో రెండు రోజులు పాటు భారీ వర్షాలు పడే అవకాశాలు ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ క్రమంలో జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతాయని తెలిపింది. వానలకు తోడు ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించింది.మరోవైపు వర్షాల కారణంగా ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. నిర్మల్ జిల్లాలోని పెనుగంగా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం నదీతీర ప్రాంతాల ప్రజలను అలర్ట్ చేసింది. అత్యవసరం అయితే తప్పా బయటకి రావద్దని సూచించింది.

## రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభమైంది. ఈ నెల 26తో వీరికి 50 రోజుల శిక్షణ పూర్తవుతుంది. మిగిలిన 3 వేల మందికి ఆగస్టు రెండో వారం నుంచి శిక్షణ ప్రారంభం కానుంది. మరోవైపు విఆర్వో, వీఆర్ఏలకు అవకాశం కల్పించానే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక అర్హత పరీక్ష నిర్వహించగా 3,554 మంది ఎంపికయ్యారు. రెవెన్యూ సంఘాల అభ్యర్థనపై మళ్లీ ఈ నెల 27న మరోసారి అర్హత పరీక్ష నిర్వహించనున్నారు. గతంలో మానవయంతంగా మినహాయించిన 413 నక్షా లేని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో భాగంగా 5 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా సర్వే విజయవంతంగా పూర్తయింది. సలార్ నగర్ (మహబూబ్‌నగర్), కొమ్మనాపల్లి (జగిత్యాల్), ములుగుమడ (ఖమ్మం), నూగూరు (ములుగు), షాహిద్ నగర్ (సంగారెడ్డి) గ్రామాల్లో మొత్తం 2,988 ఎకరాల్లో భౌతిక సర్వేను అధికారులు నిర్వహించారు. రైతుల సమక్షంలో, ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఈ ప్రక్రియ ముగిసినట్టు మంత్రి తెలిపారు. దీనివల్ల భూములపై స్పష్టత, యాజమాన్యంలో పారదర్శకత, భూ వివాదాల పరిష్కారానికి మార్గం ఏర్పడనుంది. మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. సర్వే విభాగాన్ని బలోపేతం చేయడం ద్వారా రెవెన్యూ సేవల మెరుగుదలకు దోహదపడుతుందన్న మంత్రి.. గత పది సంవత్సరాల్లో ఈ విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ప్రారంభించిన ఈ నూతన దిశలో అడుగులు, భవిష్యత్‌లో భూసంబంధిత సేవలను, సమస్యలను పరిష్కరించేందుకు సహాయపడుతాయన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

### రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి
### బీసీ రిజర్వేషన్లతో నీకేం సంబంధం
### నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు
### కవిత ప్రకటనలపై పీసీసీ చీఫ్ ఎద్దేవా

హైదరాబాద్,జులై 11(సాక్ష్యం): బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లును షెడ్యూల్-9లో పెట్టాలి. దీనికోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందున ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనిస్తాం. దీనిపై



ముందుకెళ్లకపోతే రైల్ రోకో చేపడతాం అని కవిత అన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళుల ర్పించారు. స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అన్నారు. అయితే మాకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని మేం భావిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయి. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్నందున భాజపా అనుకుంటే ఒకే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదు.. కానీ ఇవ్వడం లేదు. దోషమంతా కాంగ్రెస్‌పై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని, అయితే దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు

కవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నార. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టు-కుందని చెప్పారు. బీసీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నట్టు- చెప్పారు.

## టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

### కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

తిరుమల,జూలై11(సాక్ష్యం): టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు- పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# తప్పులతడక

మొదటిపేజీ తరువాయి..

అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీ-ఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్లు పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీ-ఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ-ఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు. సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీ-ఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. 00 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్టులని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు కట్టిన ప్రాజెక్టులను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే...బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు



ఇచ్చాం. తుమ్మడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డి కేందప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీ-ఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు... 6శాతం నీళ్లను తక్కువగా వాడారని హరీష్‌రావు విమర్శించారు.


## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ **జి. రామరాజు** తండ్రి బాలరాజు, క్రింద పేర్కొన్న ఆస్తి షెడ్యూల్‌కు సంబంధించి, జడ్చర్లలోని SROలో రిజిస్టర్ చేయబడిన శ్రీమతి పుష్ప పేరుపై శ్రీ అహ్మద్ సాదిక్ మీర్ ద్వారా, 07-03-1984 తేదీ గల ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ (లింక్) డాక్యుమెంట్ నం. **396/1984**ను పోగొట్టుకోవడం జరిగింది.
పైన పేర్కొన్న డాక్యుమెంట్లను ఎవరైనా కనుగొంటే, వాటిని క్రింద పేర్కొన్న కార్యాలయానికి తెలియజేయవచ్చు / అందజేయవచ్చు. ఇంకా నా క్లయింట్ షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందాలనుకుంటున్నారు. ఈ లావాదేవీపై ఎవరికైనా ఏదైనా క్లెయిమ్ / ఆసక్తి / వివాదం ఉంటే, ఈ ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు దిగువ సంతకం చేసిన వారికి తెలియజేయవచ్చు, లేనట్లయితే తదుపరి క్లెయిమ్‌లు / అభ్యంతరాలు స్వీకరించబడవు మరియు నా క్లయింట్ అదే విధంగా ముందుకు సాగుతారు.

**ప్రాపర్టీ షెడ్యూల్**

మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మున్సిపాలిటీ & మండలం, జడ్చర్ల గ్రామ శివారులో సర్వే నం.270, ప్లాట్ నం.43, మున్సిపల్ నం. 2-42/9లోని 207.77 గజాలలోని ఇంటి యొక్క యావత్తు. సరిహద్దుగా: **ఉత్తరం:** ప్లాట్ నం.42, **దక్షిణం:** ప్లాట్ నం.44, **ఉత్తరం:** ప్లాట్ నం.50, **పడమర:** 26 ఫీట్ వైడ్ రోడ్.

**పి. సంతోష్ కుమార్**
అడ్వకేట్
#1-8-506/2/A/1, అద్నాన్ ఛాంబర్స్,
ప్రకాష్‌నగర్, బేగంపేట్,
సికింద్రాబాద్-5000016
సెల్: 09440067560


## ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

కిషన్‌రెడ్డికి లేఖ అందజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు తనను అనుమతించలేదని, అందుకే రాజీనామా చేసినట్టు పేర్కొన్నారు. తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామాను తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి సంబంధించిన విషయంలో నొచ్చుకున్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆ సమయంలో రాజాసింగ్ తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందజేశారు. లేఖను స్పీకర్ కు పంపించాలని కూడా సూచించారు. తెలంగాణ బీజేపీలో చాలా లోపాలు ఉన్నాయని.. కొంతమంది పార్టీలో ఎదగకుండా చేస్తున్నారని ఆయన ఆ సమయంలో వ్యాఖ్యానించారు. అలాగే కొందరు పార్టీ ప్రగతికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తనకు మద్దతు ప్రకటించిన ముగ్గురు కౌన్సిల్ మెంబర్స్‌ను బెదిరించారని ఆయన అప్పట్లో ఆరోపించారు. తనను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేట్ చేయనివ్వలేదని.. ప్రెసిడెంట్ ను ఎవరిని చేయాలో ముందే నిర్ణయించుకున్నప్పుడు ఎన్నికలు ఎందుకు..? అని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పందించారు. హిందుత్వాన్ని రక్షించాలనే లక్ష్యంతో బీజేపీలో చేరానని.. ఏ పదవి, అధికారం ఆశించి రాజీనామా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. చివరి శ్వాస వరకు హిందూ సమాజ హక్కుల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని రాజాసింగ్ ట్వీట్ చేశారు. సరిగ్గా 11 సంవత్సరాల క్రితం నేను భారతీయ జనతా పార్టీలో చేరాను. ప్రజలకు సేవ చేయడం, దేశానికి సేవ చేయడం, హిందుత్వాన్ని రక్షించడం అనే లక్ష్యంతో నేను బీజేపీలో చేరాలని



నిర్ణయించుకున్నాను. బీజేపీ నన్ను నమ్మి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గోషామహల్ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. ఇందుకు బీజేపీ నాయకత్వానికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నా రాజీనామాను ఆమోదించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేయాలనే కలతో పగలు, రాత్రి పని చేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధను నేను ఢిల్లీకి తెలియజేయలేకపోవచ్చు. నేను ఈ నిర్ణయం ఏ పదవి, అధికారం లేదా వ్యక్తిగత ఆసక్తి కారణంగా తీసుకోలేదని స్పష్టం చేయాలనుకుంటు-న్నాను. నేను హిందుత్వానికి సేవ చేయడానికి పుట్టాను. నా చివరి శ్వాస వరకు హిందుత్వం కోసం పని చేస్తూనే ఉంటాను. హిందుత్వం, జాతీయత, సనాతన ధర్మాన్ని రక్షించడానికి నేను ఎల్లప్పుడూ పూర్తి భక్తి, నిజాయితీతో పని చేస్తాను. నా చివరి శ్వాస వరకు సమాజ సేవ, హిందూ సమాజ హక్కుల కోసం నా గొంతుకను వినిపిస్తూనే ఉంటాను. జై శ్రీ రామ్' అంటూ రాజాసింగ్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు.

## ప్రశాంత వాతావరణంలో బోనాలు

హైదరాబాద్,జులై 11(సాక్ష్యం): ఆదివారం జరిగే ఉజ్జయిని మహంకాళి బోనాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. భక్తులు కూడా సహకరించి బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. శుక్రవారం మహంకాళి ఆలయ పరిసరాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. అమ్మవారికి ఒడి బియ్యం పోసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మీడియాతో మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలు మన అందరి పండుగ. గొప్పగా చేసుకుందాం. బోనాల సందర్భంగా ఎంతో చరిత్ర కలిగిన మహంకాళి అమ్మవారి దర్శనం, బోనాలు సమర్పించేందుకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటు-న్నాం. 13న తెల్లవారుమున 3 గంటల నుంచే బోనాలు సమర్పించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు- చేశాం. భక్తులు క్యూ లైన్‌లలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నాం. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు- చేయడమే కాకుండా, వివిధ ప్రాంతాల నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పిస్తున్నాం. భక్తులకు తాగునీరు అందించేందుకు జీహెచ్‌ఎంసీ వాటర్ వర్క్స్ అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారని చెప్పారు. ఉజ్జయిని మహాకాళి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. బోనాల ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన తలసాని.. మాజీ ఎమ్మెల్యే ప్రసూనతో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కాసేపు సరదాగా మాట్లాడారు. సికింద్రాబాద్ మహంకాళి బోనాల జాతరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ మహంకాళి ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వాహనదారులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు ట్రాఫిక్ పోలీసులు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన మార్గంలోనే వాహనదారులు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు పోలీసులు. జులై 13న సీఎం రేవంత్ రెడ్డి మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం పక్షాన జిల్లా కలెక్టర్,దేవాదాయ శాఖ,పోలీస్ , జీహెచ్ ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు- చేసిన ప్రజల సహకారం అవసరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు- చేశామన్నారు. లష్కర్ బోనాలు చారిత్రాత్మక మైనవని చెప్పారు. ప్రజల మంచికొరకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బోనాల పండగ సందడి కొనసాగుతోంది..రాష్ట్ర వ్యాప్తంగా బోనాల పండుగ వైభవంగా జరుపుకుంటారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో బోనాల పండగ తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా జరుపుకుంటారు.


**इंडियन बैंक Indian Bank** इलाहाबाद ALLAHABAD

**మారుతినగర్ బ్రాంచ్**
# 8-3-222/1/ఎస్/204, షాలిమర్ అపార్ట్‌మెంట్స్, యూసుఫ్‌గూడ మెయిన్ రోడ్, మధురానగర్, హైదరాబాద్

**అనుబంధం- IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి)**
**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనతో చదవబడిన సెక్యూరిటైజేషన్ ...

... "ఉన్నది అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితే ఉందో అది" ప్రాతిపదికన 06/08/2025న విక్రయించబడుతుంది.
**ఇ-వేలం మోడ్ ద్వారా అమ్మకానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:**

**ఆస్తి యొక్క సంక్షిప్త వివరణ**

**ఆస్తి 1:** హైదరాబాద్ సంజీవ్‌రెడ్డి నగర్‌లో రాఘవేంద్ర గార్డెన్స్‌లోని 3వ అంతస్తులో ఫ్లాట్ నంబర్ 302, మున్సిపల్ నంబర్ 7-1-395/48 మరియు 7-1-395/49లోని ఇం. నం.155/b MIG మరియు 156/B MIG ఉన్న 1150 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 679.65 చదరపు గజాల భూమిలో 34 చదరపు గజాల విభజించని వాటాతో పాటు, సాధారణ ప్రాంతాలు మరియు 100 చదరపు అడుగుల ఒక కార్ పార్కింగ్ స్థలంతో సహా సరిహద్దులు ఉత్తరం: ఫ్లాట్ నంబర్ 303, దక్షిణం: ఫ్లాట్ నంబర్ 301, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్.

| | |
|---|---|
| ప్రాపర్టీ మీద ఎన్‌కంబ్రెన్సులు | E.A.NO 21 OF 2023 IN E.P NO 69 OF 2021 IN ABR.CF.NO412 OF 2013 ANG చిట్‌ఫండ్ ప్రై. లి. & ఇతర ప్రతివాదులు |
| రిజర్వ్ ధర | రూ. 41.40 లక్షలు |
| ఇఎండి అమౌంట్ | రూ. 4.14 లక్షలు |
| బిడ్ పెంపుదల అమౌంట్ | 10000/- |
| ఇ-వేలం తేదీ మరియు సమయం | 06/08/2025 ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు |
| ప్రాపర్టీ ఐడి నం. | IDIB50217708856 |

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://www.baanknet.com)ని సందర్శించాలి, సాంకేతిక సహాయం కోసం దయచేసి 8291220220కు కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.comకు ఇమెయిల్ చేయండి.
ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఫోటో మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://www.baanknet.com సందర్శించండి మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, దయచేసి PSB అలయన్స్ ప్రై. లిమిటెడ్, సంప్రదింపు నంబర్ 8291220220
https://www.baanknet.comతో వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ID నంబర్‌ను ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించడం జరుగుతుంది.

తేది: 09/07/2025 — అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ — ఇండియన్ బ్యాంక్

సంప్రదించాల్సిన వ్యక్తి: జి. అభినయ్ కుమార్ రెడ్డి, మొబైల్: 7995077908



**ICICI Home Finance** | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా
బ్రాంచ్ ఆఫీస్: షాప్ నం:4, ఏ బ్లాక్, గుప్తా స్క్వేర్, 60 ఫీట్ రోడ్ కర్నూల్ రోడ్, ఒంగోల్, ఆంధ్రప్రదేశ్-523002
**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ ... ప్రకారం, "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" ...

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు / లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ ఆస్తి(లు)ల వివరణ | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీ ఒక రోజు ముందు | SARFAESI స్థితి |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | కామాది జగదీష్ నారాయణ (రుణగ్రహీత) ... LAN No. LHNEL00001317374/ LHNEL00001317375 | 403 ... డోర్ నం. 37-1-412, 4వ అంతస్తు, ... 66/1A 66/1B ఒంగోలు-523001 ... ఒంగోలు-523001 | రూ. 48,55, 117.16/- జూలై 04, 2025 | రూ. 53,33, 040/- రూ. 5,33, 304/- | జూలై 21, 2025 ఉ॥ 11:00 గం॥ నుండి మ॥ 03:00 గం॥ | జూలై 28, 2025 ఉ॥ 02:00 గం॥ నుండి మ॥ 03:00 గం॥ వరకు | జూలై 25, 2025 సా॥ 05:00 గం॥ లోపు | భౌతిక స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వెబ్‌సైట్ ... (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు జులై 25, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్‌పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో జులై 25, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ ఇ ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో జులై 25, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.
తేదీ : జులై 12, 2025 — అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
ప్రదేశం : ఒంగోలు — CIN Number:- U65922MH1999PLC120106



**MANAPPURAM HOME FINANCE LTD.**
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923KL2010PTC039179
రిజిస్టర్డ్ కార్యాలయం: IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పొరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. ఫోన్ నంబర్: 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

**డిమాండ్ నోటీసు**

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567లో మా రిజిస్టర్ కార్యాలయం మరియు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో శాఖలు (ఇకపై "MAHOFIN" సూచించబడతాయి) కంపెనీల చట్టం, 1956 ...

తేదీ: 12 జూలై 2025 | ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



**Can Fin Homes Ltd** (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality

**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
డి.నం: 15-6-1105, మొదటి అంతస్తు, ఇందిరా నగర్, మమతా హాస్పిటల్ రోడ్, ఖమ్మం, తెలంగాణ-507 002. ఇమెయిల్: khammam@canfinhomes.com, ఫోన్: 7625079213 ల్యాండ్‌లైన్ నం.08742-298955, వెబ్‌సైట్: www.canfinhomes.com
CIN No. L85110KA1987PLC008699

**సింబాలిక్ స్వాధీన నోటీసు**
**[రూల్ 8 (1)] [స్థిరాస్తి కొరకు ]**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, **కెన్ ఫిన్ హోమ్స్ లి.** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు కింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/హామీదారులు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు రియలైజేషన్ తేదీ వరకు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని ఒప్పంద రేట్ల ప్రకారం భవిష్యత్తు వడ్డీతో తిరిగి చెల్లించాల్సిందిగా క్రింద పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది.
రుణగ్రహీతలు పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, ప్రతి రుణగ్రహీతకు సంబంధించి దిగువ సంతకందారు క్రింద వివరించిన మొత్తాన్ని క్రింద పేర్కొన్న తేదీలలో స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు ప్రతి ఆస్తిపై పేర్కొన్న మొత్తానికి CFHL ఛార్జికి మరియు దానిపై తదుపరి వడ్డీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు | ప్రాపర్టీ వివరాలు | డిమాండ్ నోటీసు తేదీ | బకాయి మొత్తం | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|---|
| 1. | శ్రీమతి దొంతరబోయిన నాగమణి భర్త దొంతరబోయిన నారాయణ మరియు శ్రీ దొంతరబోయిన నారాయణ తండ్రి బిక్షమయ్య | (సూర్యాపేట జిల్లా, సూర్యపేట, మాదారం రెవెన్యూ విలేజ్, బేచిరగ్, తిరుమల నగర్, రోడ్ నం.2, సర్వే నం. 337/E1లోని 144-92 చ.మీటర్లకు సమానమైన 173.33 చ.గజాల్లోని సెమీ ఫినిష్డ్ ఇంటి యొక్క యావత్తు మరియు సరిహద్దులుగా): **తూర్పు**: 30 ఫీట్ వైడ్ రోడ్, **పడమర**: షేక్ సయాద్ జానిమియా స్థలం, **ఉత్తరం**: తాండూరి కవిత యొక్క స్థలం **దక్షిణం**: సుంకంతి రాధిక స్థలం. | 02-05-2025 | రూ. 20,67,130/- (రూపాయలు ఇరవై లక్షల అరవై ఏడు వేల ఒక వంద ముప్పై) మరియు ముున్ముందు వడ్డీ | 08.07.2025 |
| 2. | శ్రీమతి గోపగాని కవిత భర్త గోపగాని రమేష్ మరియు శ్రీ గోపగాని రమేష్ తండ్రి పాపయ్య | (సూర్యాపేట జిల్లా, సూర్యాపేట, దంతలపల్లి మెయిన్‌రోడ్, స్విమ్మిగ్ పూల్ వెనకవైపు, పిఎన్‌ఆర్ టౌన్‌షిప్ దగ్గర, సర్వే నం.152/A మరియు ప్లాట్ నం.72 ... | 02-05-2025 | రూ. 20,02,403/- (రూపాయలు ఇరవై లక్షల రెండు వేల నాలుగు వందల మూడు) మరియు ముున్ముందు వడ్డీ | 08.07.2025 |
| 3. | శ్రీమతి చిట్టిబోయిన సుజాత భర్త ... | (సూర్యాపేట జిల్లా, సూర్యాపేట, ... | 02-05-2025 | రూ. 37,82,960/- ... మరియు ముున్ముందు వడ్డీ | 08.07.2025 |

తేదీ: 08.07.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: ఖమ్మం — కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

# బఫర్ జోన్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు..

### అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికుల ఆరోపణ

చౌటుప్పల్ జులై 11 (సాక్ష్యం )

జోరుగా బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇది చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులోని వలిగొండ వెళ్లే మార్గంలో నాలాపై అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై స్థానికులు గుసగుసలాడుతున్నారు. వలిగొండ కు వెళ్లే రోడ్డు పక్కనే బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. కొంతమంది అక్రమార్కులు బఫర్ జోన్‌లో అక్రమంగా పర్మిషన్లు తీసుకొని అట్టి స్థలంలో అక్రమ నిర్మాణాలను సాగిస్తున్నా. ప్రభుత్వానికి భారీ ఎత్తున్న గండి కొడుతున్న.. అధికారులు చేతులు ఎందుకు దులుపుకుంటున్నారని కొన్ని రాజకీయ పార్టీల నేతలు, స్థానికులు ప్రశ్నిస్తున్నారు.అక్రమ నిర్మాణాలను అధికారులు అడ్డు కట్ట వేద్దామని ఆలోచన కూడా రానివ్వడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయం మీద చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన కొంతమంది నేతలు అధికారులకు బఫర్ జోన్‌లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాధులు చేసినా పట్టించుకోవడం లేదని తీవ్ర స్థాయిలో అధికారుల పనితీరు మీద ధ్వజమెత్తుతున్నారు. గతంలో కలెక్టర్ వాటిలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తే, మరల ఇప్పుడు బఫర్ జోన్‌లో ఎన్ఓసి కి పర్మిషన్ ఎలా వస్తుందని వారు వాపోతున్నారు. దీనిపై ఇరిగేషన్ అధికారులను సాక్ష్యం దినపత్రిక సంప్రదించగా , చౌటుప్పల్ మున్సిపాలిటీ బఫర్ జోన్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాల విషయంలో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్ట పరంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన ప్రభుత్వానికి గండి కొట్టే విధంగా అనుసరిస్తే వారి మీద చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ వెంకట రాంరెడ్డి ని సంప్రదించగా.. అక్రమ నిర్మాణాల దగ్గరికి టౌన్ ప్లానింగ్ అధికారిని పంపిస్తామని తెలిపారు. అక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాల విషయం మీద పూర్తి వివరాలు తీసుకొని తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా నాళాలో ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని అన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానంపై హర్షం వ్యక్తం

### ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి ఫ్లెక్సీ కి పాలాభిషేకం

కోదాడ జులై 11 (సాక్ష్యం)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పలువురు బీసీ సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పెరిక కల్యాణ





మండపంలో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం మంత్రివర్గం తీర్మానం చేసి ఆర్డినెన్స్ తీసుకు రావడానికి నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంఘం డివిజన్ అధ్యక్షులు కాసాని శివ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాషాబోయిన భాస్కర్, యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఈదుల కృష్ణయ్య, బీసీ సంఘం నాయకులు కందుల కోటేశ్వరరావు రామినేని శ్రీనివాసరావు చింతలపాటి శ్రీనివాసరావు, పుల్లూరి అచ్చయ్య,బడేటి వెంకటేశ్వర్లు, మూసి శ్రీనివాస్, నక్క చంద్రం, బుడిగం నరేష్,చిలక రమేష్, పిట్టల లక్ష్మయ్య, మూసి మట్టయ్య, వీరబాబు, రామయ్య, సైదిబాబు, మైలారి శెట్టి సైదయ్య, అమర గాని కృష్ణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### సాగర్ ఎడమ కాలవకు తక్షణమే నీటి విడుదల చేయాలి

కోదాడ జులై 11 (సాక్ష్యం)

ప్రభుత్వం నాగార్జున సాగర్ పరిధిలో ముందస్తుగా నీటి విడుదలకు షెడ్యూల్ ప్రకటించాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్యం పాపిరెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ముందస్తుగా కృష్ణ బేసిక్ లో సమృద్ధిగా వర్షాలు కురవటం ప్రాజెక్టులలో జలకల సంతరించుకొని రైతులు ముందస్తుగా నార్లు పోసుకొని ఉన్నారు. కావునస తక్షణమే నీటి విడుదల చేయాలనీ రైతుల పక్షాన కోరుతున్నట్లు



తెలిపారు. ఈ విషయమై మంత్రి ఉత్తమ్ చొరవ చూపి రైతులకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# 182 దేశాలనుండి లక్షలాది మంది భక్తులు జతగూడారు

సాక్ష్యం న్యూస్, హైదరాబాద్:

గురుపూర్ణిమ సందర్భంగా శ్రీ శ్రీ రవిశంకర్ గారికి తమ కృతజ్ఞతలు తెలియజేసేందుకు,భక్తి లో ఓలలాడేందుకు,182 దేశాలనుండి లక్షలాది మంది భక్తులు జతగూడారు.లి 10 జూలై 2025: దక్షిణ అమెరికా మొదలుకొని ఆస్ట్రేలియా, ఇండియా, ఆఫ్రికా, ఇంకా ఖండాంతరాలలో– తమ జీవితాలలో సంతోషాన్ని, వెలుగును, జ్ఞానాన్ని నింపిన ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ రవిశంకర్ గారికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు విచ్చేసిన లక్షలాది భక్తుల – భక్తి అలలు ఎన్నో వేల నగరాల మీదుగా ప్రవహించి – గురు పూర్ణిమను ఆనందోత్సాహాలతో నింపాయి. గురుదేవులు శ్రీ శ్రీ రవిశంకర్ గారి ఆధ్వర్యంలో నార్త్ కరోలినా రాష్ట్రంలోని బూన్ నగరంలో ఉన్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆశ్రమంలో గురు పూర్ణిమ వేడుకలకు ప్రత్యక్షం గానూ, ప్రసార మాధ్యమాల ద్వారానూ కొన్ని లక్షలమంది భక్తులు,శిష్యులు 182 దేశాలనుండి పాల్గొన్నారు. గురు పూర్ణిమ సందర్భంగా గురుదేవులు శ్రీ శ్రీ రవిశంకర్ భక్తులచేత ప్రత్యేక పున్నమి ధ్యానం చేయించారు. నిత్య నూతనమూ, సనాతనమైన గురు పరంపర గురించి గురుదేవులు వివరించారు. శ్వాస యోగ పీఠానికి చెందిన స్వామి వాచానంద కూడా



ఈ వేడుకలో పాల్గొన్నారు. " మన చుట్టూ గాలి ఉంది కానీ దాని పైన దృష్టి ఉంచినప్పుడే ఆ గాలిని మనం గమనించగలుగుతాం ",అలాగే గురువుకు మనకు ఉన్న సంబంధాన్ని, కృతజ్ఞతను తెలియచేసే వేడుకే గురు పూర్ణిమ అని, ఆ కృతజ్ఞతా భావమే మనల్ని ముందుకి నడిపిస్తుందని శ్రీశ్రీ వివరించారు. గురువు మన బాధలన్నిటిని తీసివేస్తారని,గురువు సాన్నిధ్యంలో మన యొక్క ఉత్సాహం, ఆనందం మరింత మెరుగవుతాయని, జ్ఞాన సమృద్ధి జరుగుతుందని, మనలో



దాగున్న కళలు మరింత మెరుగుపడి వికసిస్తాయని,గురువు సన్నిధిలో ఉన్నతి కలుగుతుందని శ్రీశ్రీ చెప్పారు. భారతదేశంలోని బెంగళూరులో ఆర్ట్ ఆఫ్ లివింగ్ అంతర్జాతీయ ఆశ్రమంలో గురుపూర్ణిమ వేడుకలు ప్రత్యేకమైన గురుపూజ,అద్భుతమైన సత్సంగాలతో అలరారాయి. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆశ్రమ సభ్యులంతా అమెరికాలోని బూన్ ఆశ్రమంలో జరిగిన గురుపూర్ణిమ వేడుకలను వెబ్ కాస్ట్ ద్వారా వీక్షించి ఆనంద డోలికల్లో తేలియాడారు. దేశవ్యాప్తంగా జరిగిన గురు పూర్ణిమ వేడుకలు ఈ కింది చిత్రం ద్వారా మీరు వీక్షించవచ్చు. బెంగళూరులోని అంతర్జాతీయ ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆశ్రమం లో వేడుకలు ధ్యానంతో మొదలయ్యాయి,అలాగే దక్షిణామూర్తి హోమము, అత్యున్నత జ్ఞానానికి ప్రతినిధి అయిన శ్రీ దక్షిణామూర్తిని మేలుకొలిపే యజ్ఞాలు భక్తులను ఆధ్యాత్మిక జ్ఞానంలోనూ, ఆనందాతిరేకాలలో ఓలలాడించాయి. గురుదేవులు శ్రీశ్రీ రవిశంకర్ గారి చెల్లెలు శ్రీమతి భానుమతి నరసింహన్ ఆధ్వర్యంలో 150 మంది గురు పండిట్లతో గురుపూజ అత్యద్భుతంగా జరిగింది. న్యూఢిల్లీలోని "భారత మండపం"లో గురుపూర్ణిమ వేడుకలు అత్యద్భుతంగా సాగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ సాహిల్ జగిత్యాని ఆధ్వర్యంలో జరిగిన భజనలు, సత్సంగం భక్తులను సంతోషంలో ముంచెత్తింది. ఈ కార్యక్రమంలో 5,000 మంది పైగా భక్తులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులకు హోమియో వైద్యం

డా. జి దుర్గాప్రసాద్ రావు

హైదరాబాద్(సాక్ష్యం):

వర్షాకాలంలో ఇన్ఫెక్షన్లు , అలెర్జీలు, జీర్ణ సమస్యలు మున్నగు అనేక ఆరోగ్య సవాళ్లు ఎదురవుతుంటాయి. తేమ పెరగడం, ఉష్ణోగ్రతల్లో హెచ్చు తగ్గులు , నీరు నిలిచిపోవడం ( మురుగు నీరు ) , బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ మరియు వ్యాధిని వ్యాపింపజేసే దోమలు పెరగటం కారణంగా టైఫాయిడ్ , కలరా , గ్యాస్ట్రోఎంటెరిటిస్ వంటి నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు బీ మలేరియా, డెంగ్యూ మరియు చికున్ గున్యా వంటి వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులు మరియు సాధారణ జలుబు, ఫ్లూ మరియు వైరల్ జ్వరం వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ప్రధానమైనవి.

**నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు:**

**టైఫాయిడ్:**
సాల్మోనెల్లా టైఫై ' బ్యాక్టీరియా వల్ల కలిగే టైఫాయిడ్ కలుషితమైన ఆహారం మరియు నీటి ద్వారా వ్యాపిస్తుంది, ఇది అధిక జ్వరం, తలనొప్పి, కడుపు నొప్పి మరియు బలహీనతకు దారితీస్తుంది.

**కలరా:**
మరొక బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, విబ్రియో కలరే వల్ల కలుషితమైన నీటి ద్వారా వ్యాపిస్తుంది మరియు తీవ్రమైన విరేచనాలు మరియు వాంతికి కారణమవుతుంది.

**కామెర్లు (హెపటైటిస్ ఎ , బి %d% ఇ ):**
కాలేయానికి సంబంధించిన ఈ వైరల్ ఇన్ఫెక్షన్లు నీటి కాలుష్యం వల్ల సర్వసాధారణం, కామెర్లు, జ్వరం మరియు కడుపు నొప్పికి కారణమవుతాయి. బ్యాక్టీరియా %d% అమీబా ల వల్లకూడ హెపటైటిస్ సంక్రమిస్తుంది

**గ్యాస్ట్రోఎంటెరిటిస్:** వైరస్ లేదా ఇ కోలి బ్యాక్టీరియా వల్ల కడుపు మరియు ప్రేగులలో వాపు వస్తుంది. తరచుగా ఆహార విషతుల్యం లేదా కలుషితమైన నీటి వల్ల విరేచనాలు మరియు వాంతులకు దారితీస్తుంది.హో

**లెప్టోస్పిరోసిస్:**
ఈ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కలుషితమైన నీరు లేదా మట్టితో సంపర్కం ద్వారా వ్యాపిస్తుంది, జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి మరియు కొన్నిసార్లు మూత్రపిండాలు లేదా కాలేయం దెబ్బతింటుంది.హో

**వెక్టర్–బోర్న్ వ్యాధులు:**

**మలేరియా:** అనాఫిలిస్ ఆడ దోమ ద్వారా వ్యాపించే మలేరియా అధిక జ్వరం, చలి, చెమట మరియు తలనొప్పికి కారణమవుతుంది.హో

**డెంగ్యూ:**
ఎడిస్ ఈజీప్టీ దోమల ద్వారా సంక్రమించే డెంగ్యూ అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి , కీళ్లు , కండరాల నొప్పి మరియు దద్దుర్లు కలిగిస్తుంది.హో

**చికున్‌గున్యా:**
ఎడిస్ ఈజిప్ట్ ( 1 గ్రూప్ ఆర్బో వైరస్ ) ఆడ దోమల ద్వారా సంక్రమించే మరొక వైరల్ వ్యాధి, చికున్‌గున్యా అధిక జ్వరం, తీవ్రమైన కీళ్ల నొప్పి మరియు శరీర నొప్పులకు దారితీస్తుంది.హో

**శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు:**
**సాధారణ జలుబు మరియు ఫ్లూ :** ఉష్ణోగ్రత మరియు తేమ లో హెచ్చుతగ్గుల కారణంగా ఇవి సాధారణం, జ్వరం, దగ్గు, గొంతు నొప్పి , ముక్కు దిబ్బడ , ముక్కు కారటం , తుమ్ములు వంటి లక్షణాలు కలిగిస్తాయి.హో

**వైరల్ జ్వరం:** వివిధ వైరల్ ఇన్ఫెక్షన్లు , జ్వరం, తలనొప్పి , వళ్ళు నొప్పులు మరియు ఇతర లక్షణాలకు కారణమవుతాయి.



**ఇతర ఇన్ఫెక్షన్లు:**
**ఫంగల్ ఇన్ఫెక్షన్లు:**
అధిక తేమ అథ్లెట్స్ ఫుట్ , రింగ్‌వార్మ్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది. ముఖ్యంగా పాదాలు, గజ్జలు మరియు చంకలు వంటి ప్రాంతాలలో ఈ సమస్యలు వస్తాయి.

**చర్మ ఇన్ఫెక్షన్లు:**
తడి మరియు వెంటిలేషన్ లేకపోవడం వల్ల దురద, దద్దుర్లు ,దిమ్మలు వంటి చర్మ ఇన్ఫెక్షన్లు కూడా సాధారణం.

**నివారణ:**
శుభ్రమైన వేడిచేసిన నీరు త్రాగటం , తాజాగా వండిన వేడి ఆహారాన్ని తినటం , వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ( తరుచూ చేతులు కడుక్కోవడం)
దోమల పెరుగుదలను అరికట్టడానికి నీరు నిల్వకుండ చూసుకోవడం మరియు నిలిచిపోయిన నీటిని తొలగించడం , రక్షిత దుస్తులు ధరించడం , దోమల వికర్షకాలను వాడటం వల్ల నివారించవచ్చు. అవసర మైన జాగ్రత్తలు తీసుకోవడం , మంచి పరిశుభ్రతను పాటించడం ద్వారా వర్షాకాలంలో అనారోగ్యానికి గురయ్యే ప్రమాదాన్ని అరికట్టవచ్చు.

హోమియోపతి వైద్యంతో సీజనల్ వ్యాధులను తేలికగా అరికట్టవచ్చు !

హోమియోపతి వైద్యం , రోగి లక్షణాలపై దృష్టి పెట్టడం కంటే వ్యక్తిని మొత్తంగా చికిత్స చేసే సమగ్ర వైద్య వ్యవస్థ. ఇది శరీరం యొక్క సహజ వైద్య యంత్రాంగాన్ని ఉత్తేజపరచడం ద్వారా పనిచేస్తుంది మరియు శరీర రోగనిరోధక శక్తిని పెంచే సామర్థ్యాన్ని ఇస్తుంది. అనారోగ్యాలకు మూల కారణాన్ని పరిష్కరించడం ద్వారా, ఇది దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని సమకూరుస్తుంది. అర్హత కలిగిన హోమియోపతి నిపుణుడితో సంప్రదించి వర్షాకాలంలో ఇన్ఫెక్షన్లకు మీ నిరోధకతను పెంచుకోవడం ద్వారా సహజమైన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుంది.

**వర్షాకాలానికి ఉపయోగపడే కొన్ని హోమియోపతి ఔషధాలు.**



జలుబు మరియు దగ్గుకు ఎకొనైట్ , అలీయం సిపా, ఆర్సెనికం ఆల్బమ్ , బ్రయోనియా, పల్సటిల్ల , జ్వరాలకు రుస్టాక్ , డల్కామరా ,బెల్లడోన , జెల్సిమియం , యూపటోరియం పర్ఫ్, కండ్ల కలకకు , యుఫ్రీసియా , కడుపు ఇన్ఫెక్షన్ల కు నక్స్ వామికా , పోడోఫైలం , ఆర్సెనిక్ ఆల్బ, చర్మ సమస్యలకు సల్ఫర్ , గ్రాఫైటీస్ , తుజ ము.వి ముఖ్యమైనవి.

# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏసీ ప్రెస్ మీట్ హాల్ ప్రారంభం

హన్మకొండ జూలై 11 (సాక్ష్యం న్యూస్) :

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ మొదటి అంతస్తులో ఆధునీకరించిన ప్రెస్ మీట్ హాల్ ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ప్రారంభించారు. ప్రెస్ మీట్ కోసం వచ్చే వారికి, మీడియాకు ప్రత్యేకంగా కుర్చీలు, హాల్ లో ఆధునిక లైటింగ్ సౌకర్యంతో పాటు ఏసీలు ఏర్పాటు చేశారు. క్లబ్ అభివృద్ధిలో భాగంగా అవసరమైన శాశ్వత పనులను చేస్తున్నామని ఈ సందర్భంగా అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, అల్లం రాజేష్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు సంపెట్ సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, దొమ్మాటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, ఎండీ నయింపాషా,గుండెబోయిన దిలీప్ కుమార్, కందుకూరి సంజీవ్, మంచాల రాజు పాల్గొన్నారు. అనంతరం క్లబ్ బాధ్యుల సాధారణ సమావేశం అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది.ఈ



సందర్భంగా గౌరవ సభ్యులకు వారంలోపు ఇన్సూరెన్సులు చేయించాలని అందుకోసం రెండు, మూడు రోజుల్లో విధి, విధానాలు ప్రకటించాలని చెప్పారు. క్లబ్ సభ్యుల కోసం గుండె, నరాలు, గ్యాస్ సంబంధిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించి, ప్రముఖ వైద్యులచే మెగా హెల్త్ క్యాంపు నిర్వహించాలని నిర్ణయించారు.
క్లబ్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తామని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు కాని వారికి క్లబ్ లో ఎట్టిపరిస్థితుల్లోనూ సభ్యత్వం కొనసాగించకూడదని, అక్రమ మార్గంలో సభ్యత్వం పొందిన వారి సభ్యత్వాన్ని తొలగించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, అల్లం రాజేష్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు సంపెట్ సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, దొమ్మాటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు,ఎండీ నయింపాషా,గుండెబోయిన దిలీప్ కుమార్, కందుకూరి సంజీవ్, మంచాల రాజు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి అభివృద్ధి ధ్యేయంగా మౌలిక వసతుల కల్పన కొరకు కృషి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్మెట్ డివిజన్ జులై 11 (సాక్ష్యం న్యూస్)

మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని నేరేడ్ మెట్ డివిజన్ లో రూ. 44.2 లక్షల వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. యాప్రాల్ రాఘవ కళ్యాణ్ పార్కు అభివృద్ధి ప్రహరి గోడ నిర్మాణం కోసం రూ: 9.70 లక్షలు, డిఫెన్స్ కాలనీ సిసి రోడ్ సబ్ లైన్స్ నిర్మాణం కోసం రూ: 28.50 లక్షలు, భరణి కాలనీ స్మశానం వాటిక ప్రహరి గోడ నిర్మాణానికి రూ: 6 లక్షలు వ్యయంతో



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో మల్కాజ్గిరి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్ ఏ.ఈ. సృజన స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బద్దం పరశురాం రెడ్డి రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, జీకే హనుమంతరావు, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చిందం శ్రీనివాస్, శివ గౌడ్, శంకర్రావు, శ్రీనివాస్, లక్ష్మణ్ యాదవ్, హేమంత్ పటేల్, రమేష్, జెకె సాయి గౌడ్, సుమన్ గౌడ్, నవీన్, బాలరాజు, సుమన్ సింగ్, రాజు, గంగాధర్, వాసు, రాజశేఖర్, వంశీ, బాలకృష్ణ, స్థానిక కాలనీవాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు, సైడ్ కాలువ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ జులై 11 (సాక్ష్యం న్యూస్) :

ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న , ప్రజల



సహకారంతో ఎమ్మెల్యేగా గెలిచిన అందరికీ అభివృద్ధి చేస్తా,శుక్రవారం జ్యోతి బసు నగర్ ,అక్షర కాలనీ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం. ప్రజా పాలనలో భాగంగా గెలిచిన నాటి నుంచి ప్రతి రోజు రెండు డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున 4 వ డివిజన్ లోని జ్యోతి బసు నగర్ లో రూ.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, అక్షర కాలనీలో కాలనీ నుంచి ప్రధాన రోడ్డు వరకు రూ.49.90 లతో రోడ్డు నూతన సీసీ రోడ్డు పనులను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ప్రారంభించిన రోడ్డులో పర్యటిస్తూ ప్రజలతో ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం, మేము పనిచేస్తున్నాం అన్నారు. జి డబ్ల్యూ ఎం సి, కూడా సహకారంతో అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అని తెలిపారు. శంకుస్థాపన చేసిన అనతికాలంలో పనులు ప్రారంభం చేసేలా చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం అన్నారు. కేవలం గడిచిన 18 నెలల్లో ఒక్క 4 వ డివిజన్ లలో 4.50 కోట్లు కేటాయించినా అన్నారు.విషయ పరిజ్ఞానం లేని వాళ్ళు అక్కడక్కడ తప్పుడు మాటలు,మాట్లాడుతున్నారని అన్నారు. అన్ని డివిజన్ లలో మాపై నమ్మకంతో ఓటు వేశారు అభివృద్ధి లో పార్టీలకు అతీతంగా అందరూ భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాబో వు రోజులలో ఆదారాలతో సహా అన్ని మీడియా ముందు ఉంచుతాం అన్నారు.గతంలో ఉన్న కాంగ్రెస్ కార్పొరేటర్లకు పార్టీని చూసి నిధులు కేటాయించలేదు. మేము ప్రజల అభివృద్ధి ముఖ్యమని బీజేపీ,బి ఆర్ ఎస్ కార్పొరేటర్ల వార్డులలో సమాన నిధులు కేటాయించినం అన్నారు.కార్పొరేషన్ సమావేశంలో ప్రజల సమస్యలపై పోరాడకుండా రాజకీయ ప్రయోజనాల కోసం కొద్దిమంది మాత్రమే బైకాట్ చేసి వెళ్లారని అన్నారు.మాకు పూర్తి స్థాయి చిత్తశుద్ధి ఉంది.మీరు కావాలంటే సూత్రప్రాయమైన సూచనలు ,సలహాలు ఇవ్వండి కానీ ప్రతి అంశంపై రాజకీయ ప్రయోజనం చూడకండి అని ప్రజలను కోరారు.

## బతుకుదెరువు కోసం గల్ఫ్‌కు వెళ్లి మృత్యువాత

నిజామాబాద్,జులై 11 :

ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన నీరడి భోజన్న (45) బతుకుదెరువు కోసమని 15 రోజుల క్రితం గల్ఫ్ దేశానికి వెళ్లాడు. అక్కడ మృత్యువు అతనిని అనారోగ్యంతో కాటేసింది. తమ ఇంటి పెద్ద మృత్యువాత పడిన విషయాన్ని విన్న కుటు-ంబ సభ్యులు రోదనలతో విలపిస్తున్నారు.

మృతునికి భార్య, కూతురు ఉన్నారు. మృతుడి తల్లి రోదిస్తూ దేశం కాని దేశంలో అనారోగ్యంతో మరణించిన తమ కొడుకు మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎంఎల్ఏ డాక్టర్ భూపతిరెడ్డి చొరవ చూపాలని వేడుకొంది. మృతుడు ఆర్థిక పరిస్థితుల వల్లనే దుబాయ్ బాట పట్టాల్సి వచ్చిందని అతని భార్య రోదిస్తూ తెలిపింది.. ప్రభుత్వం స్పందించి తమ కుటు-ంబానికి న్యాయం చేసేవిధంగా సహకరించాలని కుటు-ంబ సభ్యులు వేడుకొంటు-న్నారు. కాగా, ఇందల్వాయి మాజీ సర్పంచ్ బాధిత కుటు-ంబ ఆర్థిక పరిస్థితులను చూసి 5 వేల రూపాయలు విరాళంగా అందజేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నీళ్లు నిలువ లేకుండా చూసుకోవాలి

మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 11 జులై

శ్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నిజాంపేట మండలం రాంపూర్, నగరం గ్రామాలలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి ఫ్రైడే డ్రై డే పరిసరాల పరిశుభ్రత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని శానిటేషన్ పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. పిచ్చి మొక్కలు తొలగించాలని మురుగు కాలువలు శుభ్రపరచాలని దోమల ను పారద్రోలేందుకు ఫాగింగ్ చేపట్టాలన్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ చికెన్ గున్యా మలేరియా వంటి జరాలు సోకకుండా సిబ్బంది అందుబాటులో ఉండాలని అధికారులు పర్యవేక్షణ చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకుంటూ అపరిశుభ్రత ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. పరిశుభ్రత, పారిశుధ్యం, విస్తృతంగా చేపట్టాలి...ఫ్రై డే, డ్రై డే నిరంతరం నిర్వహణ ఉండాలన్నారు పంచాయతీ సెక్రెటరీ, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీలు క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించి ప్రజల ఆరోగ్య పరిరక్షణపై తగిన సూచనలు సలహాలు అందిస్తున్నారన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు, ఎయిర్ కూలర్లు పాత టైర్లు, లలో దోమలు నిల్వ ఉండి గుడ్లు పెట్టి ప్రజలకు వివిధ రకాల వ్యాధులను కలుగజేస్తాయని వివరిస్తూ పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలన్నారు.మల్టీపర్పస్ వర్కర్స్ ఈ రెండు మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత దృష్టిపెట్టే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తూ నాగారం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం జరిగిందన్నారు ఈ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు మొత్తం



లబ్ధిదారులు ప్రారంభించడం జరిగిందని శుభ పరిణామంగా పేర్కొన్నారు జిల్లావ్యాప్తంగా 9 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని ఇప్పటివరకు 5 వేల ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించి వివిధ దశలలో నిర్మాణాలు కొనసాగుతున్నాయని చెప్పారు. లబ్ధిదారులకు ఇల్లు ప్రారంభించి బేస్మెంట్ స్థాయి పూర్తి చేసిన పక్షంలో అత్యంత పారదర్శకంగా వారం రోజుల్లో లబ్ధిదారుల ఎకౌంట్లో 1 లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందని వివరించారు. పంచాయితీ మల్టీపర్పస్ వర్కర్లకు జూన్ మాసం వరకు జీతాలు జమ చేయడం జరిగిందని ఉత్సాహంగా సేవలు అందిస్తున్నారని వారి సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు పాటించండి

### పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ జ్యోతి

ఖానాపురం జులై 11 ( సాక్ష్యం న్యూస్ ) :

సీజనల్ వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు పాటించాలని వరంగల్



జిల్లా ఖానాపురం పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ జ్యోతి తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ జ్యోతి పలు సూచనలు చేశారు.

వర్షాకాలంలో ఇన్ఫెక్షన్లు , అలెర్జీలు, జీర్ణ సమస్యలు మున్నగు అనేక ఆరోగ్య సవాళ్లు ఎదురవుతుంటాయి. తేమ పెరగడం, ఉష్ణోగ్రతల్లో హెచ్చు తగ్గులు , నీరు నిలిచిపోవడం ( మురుగు నీరు ) , బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ , వ్యాధిని వ్యాపింపజేసే దోమలు పెరగటం కారణంగా టైఫాయిడ్ , కలరా , గ్యాస్ట్రోఎంటెరిటిస్ వంటి నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు బీ మలేరియా, డెంగ్యూ , చికున్ గున్యా వంటి వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులు , సాధారణ జలుబు, ఫ్లూ, వైరల్ జ్వరం వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ప్రధానమైనవని తెలిపారు.

**నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు :**

**టైఫాయిడ్ :**
సాల్మొనెల్లా టైఫై ‘ బ్యాక్టీరియా వల్ల కలిగే టైఫాయిడ్ కలుషితమైన ఆహారం మరియు నీటి ద్వారా వ్యాపిస్తుంది. ఇది అధిక జ్వరం, తలనొప్పి, కడుపు నొప్పి మరియు బలహీనతకు దారితీస్తుంది.

**కలరా :**
మరొక బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, విబ్రియో కలరే వల్ల కలుషితమైన నీటి ద్వారా వ్యాపిస్తుంది. తీవ్రమైన విరేచనాలు, వాంతికి కారణమవుతుంది.

**కామెర్లు (హెపటైటిస్ ఎ , బి , ఇ ) :**
కాలేయానికి సంబంధించిన ఈ వైరల్ ఇన్ఫెక్షన్లు నీటి కాలుష్యం వల్ల సర్వసాధారణం. కామెర్లు, జ్వరం, కడుపు నొప్పికి కారణమవుతాయి. బ్యాక్టీరియా , అమీబాల వల్ల కూడ హెపటైటిస్ సంక్రమిస్తుంది.

**గ్యాస్ట్రోఎంటెరిటిస్ :**
వైరస్ లేదా ఇ కోలి బ్యాక్టీరియా వల్ల కడుపు , ప్రేగులలో వాపు వస్తుంది. తరచుగా ఆహార విషతుల్యం లేదా కలుషితమైన నీటి వల్ల విరేచనాలు , వాంతులకు దారితీస్తుంది.హొ

**లెప్టోస్పిరోసిస్**
లెప్టోస్పిరోసిస్ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కలుషితమైన నీరు లేదా మట్టితో సంపర్కం ద్వారా వ్యాపిస్తుంది.జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి మరియు కొన్నిసార్లు మూత్రపిండాలు లేదా కాలేయం దెబ్బతింటుంది.హొ

**వెక్టర్-బోర్న్ వ్యాధులు :**

**మలేరియా :** అనాఫిలిస్ ఆడ దోమ ద్వారా వ్యాపించే మలేరియా అధిక జ్వరం, చలి, చెమట మరియు తలనొప్పికి కారణమవుతుంది.హొ

**డెంగ్యూ :**
ఎడిస్ ఈజీప్టీ దోమల ద్వారా సంక్రమించే డెంగ్యూ అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి , కీళ్లు , కండరాల నొప్పి మరియు దద్దుర్లు కలిగిస్తుంది.హొ

**చికున్‌గున్యా :**
ఎడిస్ ఈజిప్ట్ ( గ్రూప్ ఆర్బో వైరస్ ) ఆడ దోమల ద్వారా సంక్రమించే మరొక వైరల్ వ్యాధి, చికున్‌గున్యా అధిక జ్వరం, తీవ్రమైన కీళ్ల నొప్పి మరియు శరీర నొప్పులకు దారితీస్తుంది.హొ

**శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు :**
సాధారణ జలుబు , ఫ్లూ ఉష్ణోగ్రత మరియు తేమ లో హెచ్చుతగ్గుల కారణంగా ఇవి సాధారణం, జ్వరం, దగ్గు, గొంతు నొప్పి , ముక్కు దిబ్బడ , ముక్కు కారటం , తుమ్ములు వంటి లక్షణాలు కలిగిస్తాయి.హొ

**వైరల్ జ్వరం :**
వివిధ వైరల్ ఇన్ఫెక్షన్లు , జ్వరం, తలనొప్పి , వళ్ళు నొప్పులు మరియు ఇతర లక్షణాలకు కారణమవుతాయి.

**ఫంగల్ ఇన్ఫెక్షన్లు:**
అధిక తేమ అథ్లెట్స్ ఫుట్ , రింగ్‌వార్మ్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది. ముఖ్యంగా పాదాలు, గజ్జలు మరియు చంకలు వంటి ప్రాంతాలలో ఈ సమస్యలు వస్తాయి.

**చర్మ ఇన్ఫెక్షన్లు :**
తడి మరియు వెంటిలేషన్ లేకపోవడం వల్ల దురద, దద్దుర్లు ,దిమ్మలు వంటి చర్మ ఇన్ఫెక్షన్లు కూడా సాధారణం.

**నివారణ :**
శుభ్రమైన వేడిచేసిన నీరు త్రాగటం , తాజాగా వండిన వేడి ఆహారాన్ని తినటం , వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ( తరుచూ చేతులు కడుక్కోవడం)
దోమల పెరుగుదలను అరికట్టడానికి నీరు నిల్వకుండ చూసుకోవడం మరియు నిలిచిపోయిన నీటిని తొలగించడం , రక్షిత దుస్తులు



ధరించడం , దోమల వికర్షకాలను వాడటం వల్ల నివారించవచ్చు. అవసర మైన జాగ్రత్తలు తీసుకోవడం , మంచి పరిశుభ్రతను పాటించడం ద్వారా వర్షాకాలంలో అనారోగ్యానికి గురయ్యే ప్రమాదాన్ని అరికట్టవచ్చునని డాక్టర్ జ్యోతి వివరించారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరింత వేగంగా చేపట్టాలి : స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 11 (సాక్ష్యం న్యూస్):

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో జిల్లాలో



విస్తృతంగా పర్యటించారు. మరిపెడ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణంలోని 9 వ వార్డు లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, హెల్త్ సబ్ సెంటర్స్ లలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల మార్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను



అప్రమత్తం చేయాలని అవసరం ఉన్నచోట వైద్య పరీక్షల క్యాంపు నిర్వహించాలని, ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించాలని సూచనలను చేస్తూ, గ్రామ పంచాయతీ లు మున్సిపల్ పరిధిలో అన్ని గ్రామాలలో పరిశుభ్రత వారోత్సవాలు నిర్వహిస్తూ షెడ్యూలు ప్రకారం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు. అన్ని వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, ముందస్తుగా తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ ల వివరాలను పరిశీలనా చేస్తూ, మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. సాధారణ ప్రసవలను ప్రోత్సహించాలని, మాత శిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతుందని ప్రభుత్వ సూచించిన దశలవారీగా నిర్మాణం పూర్తి అయిన ఇండ్ల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి బిల్లులు త్వరగా పడే



విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మరిపెడ పట్టణంలోని తొమ్మిదవ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇంటిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు, మరింత వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, డాక్టర్ రవి కుమార్ ,హౌసింగ్ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అత్యధిక జనాభా మనకో అసెట్

## మానవ వనరులను వినియోగించుకోవాలి

## జనాభా దినోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

అమరావతి,జూలై11(సాక్ష్యం): జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని వ్యాఖ్యానించారు. జనాభా భారం కాదు.. జనమే ఆస్తి.. అదే అతి పెద్ద పెట్టుబడిగా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు .. మొదటి సారి ఆంధ్రప్రదేశ్ లో జనాభా దినోత్సవం ఫోకస్ తో జరుగుతోంది.. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. అని గురజాడ అప్పారావు చెప్పారు. దేశమంటే మనుషులు.. కష్టాలు.. సమస్యలు.. పరిష్కారం అన్నీ ఉంటాయి.. గురజాడ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి.. ఇద్దరు పిల్లలు ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అని నేనే చట్టం తీసుకొచ్చా.. కానీ, ఒక్కోసారి పాలసీలు మార్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.. ఇప్పుడు జనాభా భారం కాదు.. జనమే ఆస్తి అని చంద్రబాబు అన్నారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని సీఎం అన్నారు. గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ- చేయడానికి అర్హత లేదని గతంలో నేనే చట్టం తీసుకొచ్చా. జనాభా నియంత్రణ కాదు.. జనాభా నిర్వహణ చేయాలి. దీనిపై సూచనలు ఇవ్వాలని కోరుతున్నామంటే అదీ మార్పు. పరిస్థితులకు అనుగుణంగా పాలసీలు




మార్చుకోకపోతే చాలా సమస్యలు వస్తాయి. మంచి పాలసీ ఏవిధంగా తేవాలని ఇక్కడ మనం కూర్చొని ఆలోచిస్తున్నాం.

ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా 1985 జులై 11న మొదటిసారి ఐరాస ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించింది. గతంలో జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లు. ఇప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. జనమే ప్రధాన ఆస్తిగా భావించే రోజులు వచ్చాయి. ప్రత్యుత్పత్తి రేటు- 2.1గా ఉంటే జనాభా పెరుగుదల స్థిరంగా ఉంటు-ంది. మన రాష్ట్రంలో ప్రత్యుత్పత్తి రేటు- 1.8గా ఉంది.. ఇది మెరుగుపడాలని సీఎం అన్నారు. జనాభా తక్కువుంటే అవసరాల నిమిత్తం ఇతర రాష్ట్రాలకి తరలి వెళ్తారు.. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాలు ఉంటాయి.. జనాభా పెరిగితే పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి, అవకాశాలు ఉంటాయి అన్నారు సీఎం చంద్రబాబు.. ఇక, నేనెప్పుడూ మహిళా పక్షపాతిని.. ఆస్తిలో మహిళలకి సమానహక్కు కలిపించి ఎన్టీఆర్ మహిళల పక్షాన నిలబడ్డారు.. జనాభా నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.. త్వరలో జనాభా నిర్వహణపై డ్రాఫ్ట్ పాలసీ తీసుకొస్తామని వెల్లడించారు.. అయితే, మితి మీరిన నియంత్రణ చర్యలు వల్ల చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు.. ఇప్పుడు ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తాం అని చెప్పి 15 వేలు ఇస్తున్నాం అన్నారు.. జనాభా పెరుగుదల కోసం అందరు కృషి చేయాలి.. చైనా జనాభా నియంత్రణ వలన చాలా నష్ట పోయింది.. జనాభా పెరుగుదల కోసం అందరం మాట్లాడాలని సూచించారు. దక్షిణ భారత దేశంలో నియోజక వర్గాల సీట్లు- తగ్గుతాయని ఆందోళన చెందుతున్నాయి.. దానికి కారణం జనాభా నియంత్రణ చర్యలు... ఉమ్మడి కుటు-ంబాలను ప్రోత్సహించే పథకాలు అమలు చేయాలన్నారు సీఎం చంద్రబాబు.. నా తల్లి క-÷-టటె-ల పొయ్యి మీద అన్నం వండి ఇబ్బంది పడింది.. అందుకే నా ఆడపడుచులకు ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఇచ్చాను.. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు.. శక్తి సామర్థ్యాల్లో మహిళలలు తక్కువ కాదు.. జనాభా లో 50 శాతం మహిళలు ఉన్నారు.. మహిళలకు గతంలో కూలీ తక్కువగా ఇచ్చే వారు.. ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్లు గా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాను అని గుర్తుచేశారు.. ఒకప్పుడు జనాభా నియంత్రణ అన్నాం.. కానీ ఇప్పుడు జనాభా నిర్వహణ అంటు-న్నాం.. తిరిగి ఉమ్మడి కుటుంబాలు రావాలి.. దాని కోసం ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి.. పెద్ద కుటు-ంబాలను ప్రోత్సహించే విధంగా పథకాలు తీసుకువస్తాం.. పాపులేషనే మనకు ఒక పెద్ద ఆస్తి.. జనాభా నే మనకు అతి పెద్ద పెట్టు-బడి.. ఇప్పుడు చాలా దేశాల్లో వయసు మళ్లిన వారే అధికంగా ఉన్నారు.. ఇప్పటి నుంచి భావి తరాల భవిష్యత్ కోసం జనాభా నిర్వహణ కోసం అందరు సహకరించాలి.. మొన్నటి వరకు ఫ్యామిలీ ఎ÷-లానింగ్ కోసం పని చేశాం.. ఇక పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం పని చేయాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు ..

## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

### హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
### హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్

హైదరాబాద్,జులై 11(సాక్ష్యం): విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు- చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందని ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ వివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు



చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష.. రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం' అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ- చైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ రంగరాయ కాలేజీలో దారుణం

### విద్యార్థినులకు ల్యాబ్ ఉద్యోగుల లైంగిక వేధింపులు
### ఫిర్యాదులపై కఠిన చర్యలకు చంద్రబాబు ఆదేశం

అమరావతి,జూలై11(సాక్ష్యం): కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటన కలకలం రేపింది.. బయో కెమిస్ట్రీ ల్యాబ్ అటెండెంట్ కళ్యాణ్ చక్రవర్తి, మైక్రో బయాలజీ టెక్నీషియన్ జిమ్మీ రాజు, బయో కెమిస్ట్రీ ఎల్ టీ గోపాలకృష్ణ, పాథాలజీ ఎల్‌టీ ప్రసాద్ తమ పట్ల



అసభ్యకరంగా ప్రవర్తించారని విద్యార్థినులు ఫిర్యాదు చేశారు.. మెయిల్ ద్వారా ఒకేసారి 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు చేశారు.. అయితే, ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాకినాడ జీజీహెచ్‌లో వైద్య విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను నివేదిక కోరారు.. దీంతో, సీఎంకు నివేదిక అందించారు వైద్యఆరోగ్య శాఖ అధికారులు. దీనిపై స్పందించిన సీఎం.. నిందితులపై కఠిన చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.. మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో ల్యాబ్ అటెండెంట్‌గా పనిచేస్తున్న కళ్యాణ్ చక్రవర్తి అనే ఉద్యోగిపై ఈనెల 9వ తేదీన విద్యార్థినిలు ఫిర్యాదు చేశారు.. ఘటనను సీరియస్ గా తీసుకుని.. దీనిపై అదే రోజు కమిటీ-నియమించి విచారణ చేపట్టారు అధికారులు.. నిన్న రాత్రి వరకు విద్యార్థినులతో మాట్లాడి నివేదిక సిద్ధం చేసింది విచారణ కమిటీ-.. చక్రవర్తితో పాటు- మరో ముగ్గురు కూడా వైద్య విద్యార్థినులను వేధించినట్లు- విచారణలో వెల్లడైంది.. నివేదిక ఆధారంగా లైంగిక వేధింపులకు పాల్పడిన సిబ్బందిపై చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.. నిందితులపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేయనున్నారు అధికారులు..

## వైద్య కళాశాల విద్యార్థినులకు వేధింపులు

### బాధ్యులైన ఉద్యోగుల సస్పెన్షన్..
### క్రిమినల్ కేసులు నమోదు: కలెక్టర్ వెల్లడి

కాకినాడ,జులై 11(సాక్ష్యం): రంగరాయ వైద్య కళాశాలలో వైద్య కళాశాల విద్యార్థినులకు వేధింపుల కేసులో తోణ చర్యలకు దిగారు. బాధ్యులైన ఉద్యోగుల సస్పెన్షన్..వేటుపడింది. వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేశారు. రంగరాయ విద్యార్థినులకు లైంగిక వేధింపుల ఘటనలో బాధ్యులను సస్పెండ్ చేశామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టామన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌తో కలిసి కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 9న కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్‌కు ఓ విద్యార్థిని నుంచి మెయిల్ వచ్చింది. నలుగురు వేధిస్తున్నారని 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లో ఉన్న కల్యాణ్ చక్రవర్తిపై ఎక్కువ ఫిర్యాదులు అందాయి. వాట్సప్‌లో అసభ్య మెసేజ్‌లు, వ్యాఖ్యలు చేస్తున్నట్లు గుర్తించాం. కొంతమంది విద్యార్థులతో మాట్లాడి నప్పుడు కల్యాణ్ చక్రవర్తితో పాటు- జమ్మిరాజు, గోపాలకృష్ణ, ప్రసాద్ పేర్లు కూడా వచ్చాయి. వారిపైనా చర్యలు తీసుకున్నాం. వారిని సస్పెండ్ చేసిన అనంతరం విచారణ చేపట్టాం. కళాశాలలో గతంలో ఇలాంటివి జరిగాయా? అనే కోణంలో విచారించాం. వేధింపులపై మెయిల్ పంపిన విద్యార్థినిని అభినందిస్తున్నాంఅని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ

ఘటనపై శుక్రవారం ఉదయం నుంచి మూడు ఫిర్యాదులు అందాయని ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. వన్‌టౌన్ పీఎస్‌లో 2, టూటౌన్‌లో ఒక ఫిర్యాదు వచ్చిందన్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టినట్లు- తెలిపారు.

## సోషల్ మీడియా పోస్టులపై కన్ను

**తప్పుడు పోస్టులకు శిక్షలు తప్పవు**
**గంజాయితో పట్టుబడితే సంక్షేమం రద్దు**
**హోంమంత్రి అనిత హెచ్చరిక**

అనకాపల్లి,జులై 11(సాక్ష్యం): సోషల్ మీడియాలో అభ్యంతరకర, తప్పుడు పోస్టులు పెడితే, చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. గత జగన్ పాలనలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా ఏరులై పారేదని హోంమంత్రి అనిత ఆరోపించారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నామని ఉద్ఘాటించారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చుదామని దిశానిర్దేశర చేశారు. పిల్లలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. ఆడ, మగ అని తేడా ఉండకూడదని.. తల్లిదండ్రులు ఇద్దరిని సమానంగా చూడాలని సూచించారు. తాను ఒకప్పుడు టీచర్‌ని అని చెప్పడానికి గర్వంగా ఉంటుందని హోంమంత్రి అనిత ఉద్ఘాటించారు. మా నాన్న నాకు ఇచ్చిన ఆస్తి చదువు అని చెప్పుకొచ్చారు. శుక్రవారం నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హోం మంత్రి అనిత సన్మానించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత ప్రసంగించారు. కనిపించే దేవత అమ్మ.. అమ్మను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యను మించిన ఆస్తి లేదని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు.



ఇప్పుడు తమ ప్రభుత్వం లో ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని హోంమంత్రి అనిత తెలిపారు. ఒకప్పుడు ప్రైవేట్ స్కూల్‌లో మాత్రమే పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ జరిగేవని వెల్లడించారు. ఇప్పుడు ఏపీ వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ జరుగుతున్నాయని తెలిపారు. విద్యకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్‌లో సన్నబియ్యం ఉపయోగిస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. విద్యని తమ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని చెప్పుకొచ్చారు. ఆ చదువే తనకు రాజకీయాల్లో పెట్టు-బడి అయిందని వెల్లడించారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలన్ని అమలు చేస్తున్నామని హోం మంత్రి అనిత ఉద్ఘాటించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. పాడేరులో హోంమంత్రికి ఎన్డీఏ కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. పాడేరులో శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో అధికారులు హోం మంత్రికి స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనితకు అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అధికారులు అందజేశారు.

## లిక్కర్ స్కామ్ చూస్తే దేశం నివ్వెరపోయేలా ఉంది

### బాక్సుల్లో డబ్బులు తరలించిన ఘనులు వారు
### సుపరిపాలనలో తొలి అడుగులో మంత్రి పయ్యావుల


అనంతపురం,జులై 11(సాక్ష్యం): లిక్కర్ స్కామ్‌కు సంబంధించి సిట్ దర్యాప్తులో చాలా ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. లిక్కర్ స్కామ్‌కు ఐఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సులు డబ్బులు తరలించారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో వాస్తవాలు తెలిస్తే భారతదేశం నివ్వెరపోయే విధంగా ఉందన్నారు. శుక్రవారం జిల్లాలోని కనేకల్ మండల కేంద్రంలో నిర్వహించిన సుపారిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా మెయిల్స్ చేసిన ఉదయ భాస్కర్‌పై కేసులు పెట్టి తీరతామని స్పష్టం చేశారు. ఉదయ భాస్కర్ దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టారని మండిపడ్డారు. బంగారుపాళ్యంలో ట్రాక్టర్ లాక్కొచ్చి మరీ వైసీపీ చేసిన ట్రిక్స్ అన్నీ డ్రోన్ కెమెరాల్లో బయటపడ్డాయన్నారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెటకారం తగ్గించుకుంటే మంచిదని హితవుపలికారు. బుగ్గన నోటికి వచ్చినట్లు పార్టీలో అస్తిత్వం కోసం మాట్లాడు తున్నారని.. ఇప్పటికైనా బుర్రకథలు ఆపాలన్నారు. దోమల మీద యుద్ధం, గాల్లో యుద్ధం మీరు చేశారని... అందుకే ప్రజలు కాల్చివాత పెట్టారని ఎద్దేవా చేశారు. దొంగ ఈ-మెయిల్స్ పంపిన వారిపై కేసు పెడతామని స్పష్టం చేశారు. జగన్ రోడ్డు మీదకు వస్తే ఆయన కారు కింద తలకాయలు కానీ.. మామిడి కాయలు కానీ పగలాల్సిందే అంటూ దుయ్యబట్టారు. చిత్తూరులో మామిడికాయలు కొనొద్దని ఫ్యాక్టరీలకు చెప్పారని.. ట్రాక్టర్‌ల నుంచి బలవంతంగా మామిడికాయలు కింద పారబోశారని... చివరికి డ్రోన్ కెమెరాలో దొరికి పోయారని విమర్శించారు. పెట్టు-బడులు పెట్టవద్దని చెప్పారని మండిపడ్డారు. మెయిల్స్ పెట్టి రాష్ట్ర ప్రభుత్వం పరువు తీసే విధంగా చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. సుపారిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పయ్యావులతో పాటు-రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గడిచిన సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు మంత్రి, ఎమ్మెల్యే తెలియజేశారు

# రాష్ట్రంలో రైతులను పట్టించుకోని ప్రభుత్వం

**దయనీయంగా ఉన్నా అండగా నిలవని కూటమి**
**రు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా వ్యవహారం**
**జగన్పరామర్శలకు వెళితే తట్టుకోలేని పెద్దలు**
**మాజీమంత్రి, వైకాపానేత పేర్నినాని విమర్శలు**

అమరావతి,జులై11(సాక్ష్యం): రాష్ట్రంలో రైతులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, గిట్టుబాటు ఇవ్వడం లేదని వైసీపీనేత మాజీమంత్రి పేర్ని నాని మండిపడ్డారు. ఏపీలో రైతుల పరిస్థితులు దయనీయంగా ఉండటం సమాజానికి విచారకరం అన్నారు. రైతుల వద్దకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ వెళ్తే ఏడుస్తారు అని కూటమి ప్రభుత్వంను విమర్శించారు. ఏపీలో రైతుల పరిస్థితులు దయనీయంగా ఉండటం సమాజానికి విచారకరం అని పేర్కొన్నారు. పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా కూటమి ప్రభుత్వ వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి జగన్ గారిని తిట్టడానికి తప్ప ఎక్కడైనా తిరిగారా? అని పేర్ని నాని ప్రశ్నించారు. శుక్రవారం అమరావతిలో మాజీమంత్రి



పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. ధాన్యం, పత్తి, మిర్చి, పొగాకు, కోకో.. తాజాగా మామిడి పంటలు పండుతున్న రైతుల కడగండ్లు ప్రభుత్వానికి కనిపించటం లేదు. పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా కూటమి ప్రభుత్వ వ్యవహారం. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అర్థం ఏంటి?. ముందు నుంచి ఒకరు.. వెనుక నుంచి మరొకరు కోస్తారని అర్థమా?. రైతుల గోడు పట్టించుకునే నాథుడు లేడు. వ్యవసాయ శాఖ మంత్రి జగన్‌ను తిట్టడానికి తప్ప ఎక్కడైనా తిరిగారా?. హామీలు ఇచ్చిన మూడు పార్టీల్లో ఇద్దరు అవునంటారు.. మరొకరు తెలియదు అంటారు. వ్యవసాయ శాఖ మంత్రి రైతుల బాధలు పట్టించుకుంటు-న్నారా?. మిర్చి, పొగాకు రైతుల బాధలు చూడటానికి వెళ్తే సినిమా సెట్టింగుల యాత్రలు అంటారు. జగన్ వెళ్తుంటే విమర్శిస్తారు.. మీరు వెళ్ళి చూస్తుంటారు. మిర్చి యార్డు ఉన్న కేంద్ర మంత్రి రైతుల కోసం వెళ్లారా?. ఒక్క ఎమ్మెల్యే అయినా రైతుల కోసం వెళ్లారా?. మీరు పట్టించుకోరు, రైతులకు గిట్టు-బాటు-ఇవ్వరు.. జగన్ వెళ్తే ఏడుస్తారు' అని పేర్ని నాని మండిపడ్డారు. పొగాకు రైతుల కోసం జగన్ వెళ్తే ఒక 20 మంది పచ్చ మూకలను పంపిస్తారు. వాళ్లకు డబ్బులు ఇచ్చి పంపిస్తారు. మీ టీ-వీ డిబేట్లలో డబ్బులు ఇచ్చి జగన్‌ను తిట్టిస్తారు. జగన్‌ను తిట్టకుండా ఒక్క డిబేట్ ఉంటు-ందా?. మీరు వచ్చినప్పటి నుంచి చేసిందేమీ లేదు కాబట్టి.. జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టు-కున్నారు. ఉదయం, సాయంత్రం మీ వ్యాపారం మొత్తం జగన్ మీదే కదా. ఇవాళ మామిడి రైతుల గురించి ఇష్టం వచ్చినట్లు-మాట్లాడుతున్నారు. జగన్ పర్యటనకు హెలెక్రాప్టర్కు పర్మిషన్ ఇవ్వరు. తప్పుడు మాటలు.. విష ప్రచారం.. అసత్యాలు మాట్లాడుతున్నారు. జగన్ బంగారుపాళ్యం వెళ్తున్నారని కేబినెట్లో తీర్మానం చేస్తారు. వీళ్లకు అబద్ధాల ప్రచారం తప్ప మరొకటి లేదు. 9వ తేదీ జగన్ వెళ్ళగానే 260 కోట్లు- విడుదల చేశామన్నారు.. జీవో వచ్చిందా. ఎవరి-కై-నా సమాచారం ఉందా?. ఒక్క మామిడి రైతుకన్నా న్యాయం చేశారా. రైతు కష్టం గురించి తెలియని వాళ్ళు.. విచిత్రమైన వ్యవసాయ శాఖ మంత్రి 80 శాతం కొనేసాము అంటారు. మరో మంత్రి 90 శాతం కొన్నారని అంటారు.. ఎవరిది నిజం' అని పేర్ని నాని ఫైర్ అయ్యారు. జగన్ వెళ్తున్నారని.. వాడు, వీడు అంటున్నాడు. మిమ్మల్ని వాడు, వీడు అనలేమా. జగన్ ఎప్పుడు కూడా వాడు, వీడు అని శత్రువుల గురించి కూడా మాట్లాడరు. అమ్మఒడి అందరికీ వేశామని చెప్పారు.. లక్ష మందికి అయినా 13 వేలు పడ్డాయా. ఈ దిక్కుమాలిన ప్రభుత్వం దగ్గరి నుంచి ఎలా వంచించాలో నేర్చుకోవాలి. 6.50 లక్షల టన్నుల పంట పండింది. 80 శాతం కొన్నామని వ్యవసాయ శాఖ మంత్రి.. 90 శాతం కొన్నామని సివిల్ స్లపై మంత్రి చెబుతారు. కలెక్టర్ మాత్రం 67 శాతం అని చెప్పారు. ఒక్క రైతు దగ్గరకు వెళ్లని వ్యవసాయ మంత్రి 80 శాతం కొనేసామని చెప్పారు.. సివిల్ స్లపై మంత్రి 90 శాతం అంటారు. మీ అబద్ధాలకు పోయే కాలం రాదా. ఫైనాన్స్ కాన్కరెన్స్ లేకుండా జీవో ఫైల్ జెనరేట్ చేశారు. ఏమీ చేయకుండా మమ అనేశారు' అని పేర్ని నాని విమర్శించారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన సుభాష్ నగర్ వాసులు



**అల్వాల్ సర్కిల్ జూలై 11 (సాక్ష్యం న్యూస్)** వెంకటాపురం డివిజన్ లోని సుభాష్ నగర్ వాసులు డ్రైనేజ్ పునర్నిర్మాణ సమస్యలపై ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. సుభాష్ నగర్ లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డు సేఫ్టీ డ్రైవ్ ప్రోగ్రామ్ ను కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈ అరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు, నవీన్, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మోసిన్, విజయ్ శేఖర్, వీరేష్, మురళి గౌడ్, జమందర్, కన్నా తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ పోలీస్ స్టేషన్‌కు కొత్తగా వచ్చిన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్



**అల్వాల్ సర్కిల్ జులై 11 సాక్ష్యం న్యూస్** అల్వాల్ పోలీస్ స్టేషన్ కొత్తగా వచ్చిన సిఐ ప్రశాంత్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించన అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ డోలి రమేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు

ఇస్తామని ఇచ్చిన తర్వాతనే ఎన్నికలకు పోతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం స్వాగతిస్తున్నాము హర్షిస్తున్నాము.



**మెదక్ జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్)11 జులై** ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఇచ్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ఎంతో శుభ సూచనమని హర్షం వ్యక్తం చేస్తున్నాను మా బీసీలకు వెన్నుదన్నుగా నిలిచిన ప్రభుత్వానికి మేము కూడా మద్దతుగా ఉండి ముందుకు నడిపిస్తామని తెలియజేస్తున్నాను. ఇది తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం పోరాట ఫలితమే అని తెలియజేస్తున్నాను రాబోయే కాలంలో బీసీలకు ఓటు చైతన్యంతో ముందుకు నడిపిస్తామని అమాయకులైన బీసీలకు ఓటు చైతన్యం లేకనే బీసీ రాజ్యం స్థాపించడంలో వెనుకబడి ఉన్నామని తెలియజేస్తూ రాబోయే కాలంలో ప్రభుత్వంతో కలిసి రిజర్వేషన్లు సాధించి చట్టసభలో కూడా సాధించి ముందుకెళ్తామని బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు పడిగే స్వరూపం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు తెలియజేస్తూ జైబీసీ జై జై బీసీ

## టోల్ ప్లాజా వద్ద లారీ బీభత్సం

తప్పిన ప్రమాద ముప్పు

**అనకాపల్లి,జులై11(సాక్ష్యం):** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం కాగిత టోల్ ప్లాజా వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించిం. విశాఖ నుంచి కాకినాడ వైపునకు వెళ్తున్న లారీ.. కాగిత టోల్‌ప్లాజా వద్దకు రాగానే అదుపుతప్పి మొదటి కౌంటర్ నుంచి రెండో కౌంటర్‌కు దూసుకెళ్లిం. ఆ సమయంలో రెండో కౌంటర్ వద్ద ఆగి ఉన్న మరో వ్యాన్‌నూ ఢీకొట్టిం. అప్రమత్తమైన సిబ్బం అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు అక్కడ ఏర్పాటు- చేసిన సీసీ కెమెరాలో నమోదు అయ్యాయి.

## కోదాడ నియోజకవర్గ పశువైద్య శాఖ సమీక్షా సమావేశం

**కోదాడ జులై 11 (సాక్ష్యం)** నియోజకవర్గ శాసన సభ్యులు నలమాద ఉత్తమ్ పద్మావతి ఆదేశాను సారం కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలలో నియోజకవర్గ పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించినట్లు జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక అధికారి డా .దాచేపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల నూతన భవనం నిర్మాణానికి రూ. 1.25కోట్లు, నియోజకవర్గం లోని 11 ప్రాథమిక పశువైద్య కేంద్రాలు , 19 పశు ఆరోగ్య ఉపకేంద్రాలలో అవసరం ఉన్న చోట 55 లక్షలు 45 లక్షలతో నూతన భవనాలు, అదనపు గదులు, శౌచాలయాలు, ప్రహరీ గోడల నిర్మాణం, ట్రెవిస్ మరియు ట్రావిస్ షెడ్స్, రైతుల సౌకర్యంకోసం వసతుల ఏర్పాటు తదితర నిర్మాణాలకు ప్రతీ మండలం నుండి అవసరాలు సేకరించి మొత్తం 6.0 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు ప్రణాళికలు తయారు చేయనైనది. సమీక్షా సమావేశములో స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య నియోజక వర్గ 11 ప్రాథమిక పశువైద్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముల్కనూర్ సొసైటీని సందర్శించిన యర్రవరం సహకార సంఘం పాలకవర్గం



**కోదాడ జులై 11 (సాక్ష్యం )** యర్రవరం ప్రాథమిక సహకార సంఘం పాలకవర్గం ఎడ్యుకేషన్ టూర్ భాగంగా శుక్రవారం రాష్ట్రంలో ముల్కనూర్ సొసైటీని సందర్శించడం జరిగినది రైతులకు మెరుగైన సేవలను అందిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని నెంబర్ వన్ గా ముల్కనూరు సొసైటీ సందర్శించడం జరిగింది ముల్కనూరు సొసైటీలో రైతులకు కావలసిన వరి విత్తనాలను సంఘ పరిధిలోని రైతుల నుండి సేకరించి మేలైన వరి వంగడాలను ముల్కనూరు సొసైటీ వారి యొక్క సొంత వ్యవసాయ శాస్త్రవేత్తలను నియమించి వారి ద్వారా స్వతహాగా సూచనలను సలహాలను ఇస్తూ రైతుల నుండి వారి విత్తనాలను సేకరించడం జరుగుతుంది వారి పండించిన ధాన్యాన్ని కూడా వారి ముల్కనూరు సొసైటీ కొనుగోలు చేస్తుంది ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నారు. యర్రవరం సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ సుభాష్ రెడ్డి, డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సుదర్శన్, శ్రీను, మంగమ్మ, ఎం శ్రీను, రవీందర్ రెడ్డి, ఏలిశమ్మ, ఆశీర్వాదం, నాన్ రాజు, సైదా ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టవచ్చు

- కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



**మల్కాజిగిరి జూలై 11 (సాక్ష్యం న్యూస్)** వర్షాకాల ముందస్తు శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు చెత్తాచెదారం రోడ్లపై వేయకుండా ఇంటి ముందుకు వచ్చే రిక్షాలను వేయాలని తెలిపారు పాడైపోయిన టైర్లు కొబ్బరి బొండాల వ్యర్థాలను నిల్వ చేయకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని కోరారు. సీజనల్ వ్యాధులు సంభవిస్తే సమీపంలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల రాము యాదవ్, బైరు అనిల్, శానిటేషన్ జవాన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీ పాఠశాల అనుమతి రద్దు చేయాలి

- విద్యార్థి సంఘాలు ఆర్డీవోకు వినతి
- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలి



**సాక్ష్యం న్యూస్ జులై 10 దంతాలపల్లి ప్రతినిధి** మండల కేంద్రంలోని సెయింట్ మేరీ పాఠశాల ప్రభుత్వ నిబంధనల విరుద్ధంగా నడిపిస్తూ ఐఐటి మెడికల్ ఫౌండేషన్ పేరుతో అధిక ఫీజులను వసూలు చేస్తూ అర్హతలేని ఒరిస్సా కేరళ ఉపాధ్యాయులతో విద్యాబోధన చేపిస్తూ విద్యార్థుల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్న పాఠశాల అనుమతిని రద్దు చేయాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకులు పంతం విజయేందర్, తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్ గురువారం తొర్రూర్ ఆర్డీవో గణేష్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ఎంఈఓ దృష్టి కూడా తీసుకెళ్లినట్లు ఎంక్వయిరీ చేశామని మాకు అందించలేదని తెలియజేశారు ఆర్డీవో స్పందించి,పాఠశాల విచారణ జరిపించి,పాఠశాల అనుమతి రద్దు చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తేజ చరణ్, సంతోష్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ స్టూడెంట్ యూనియన్ మురలీకృష్ణ



**కోదాడ, జులై 11( సాక్ష్యం)** ప్రభుత్వం నిబంధనలను లెక్కచేయకుండా బుక్స్ యూనిఫామ్ పై ప్రైవేటు యాజమాన్యం అధికంగా డబ్బులు దండుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే మురళి కృష్ణ స్థానిక ఎంఈఓ సలీం షరీఫ్ కి వినతి పత్రం శనివారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టం వచ్చిన రీతిగా చదువు పేరుతో పిల్లలు తల్లిదండ్రులను పిండి విప్పి చేస్తున్నారని అలాంటి పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కి వినతిపత్రం అందించడం జరిగిందని అన్నారు.

## తొట్టెల నామకరణ మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

- మెదక్ జిల్లా శివంపేట మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ )11జులై** కొడకంచి శ్రీనివాస్ గౌడ్ మన్మణి తొట్టెల నామకరణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మన ప్రియతమాయకులు మాజీ శాసనసభ్యులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి. ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్ . సర్పంచుల ఫోరం అధ్యక్షులు చిట్కుల మైపాల్ రెడ్డి .శివంపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ . మాజీ ఎంపిటిసి జంగం వెంకటేష్ గారు. మాజీ సర్పంచ్ మాధవ రెడ్డి . మాలల హక్కుల సాధన సమితి అధ్యక్షుడు బొమ్మల మైసయ్య. బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్ . మంతూర్ రమేష్ . గొల్లపల్లి పెద్ద నరసన్న . ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తిరుపతి రాథోడ్ . బిజీ ఆర్ యువసేన అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి నాగరాజు తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివి పిసదాశివపేట శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం నూతన నగర కమిటీ




**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో భవిత జూనియర్ కళాశాల లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మెదక్ విభాగ్ సంఘటన మంత్రి లక్ష్మణ్ పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి జాతీయ పునర్నిర్మాణం జాతీయ భావాలను నింపుతున్న విద్యార్థి పరిషత్ గురించి దిశా నిర్దేశం చేశారు అనంతరం సంగారెడ్డి జిల్లా కన్వీనర్ రాజు నూతన నగర కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది ఇందులో భాగంగా నగర కార్యదర్శిగా రెండోవ సారి కృష్ణ ఉపాధ్యక్షులుగా మనోజ్ కుమార్ అభిషేక్సంయుక్త కార్యదర్శులుగా శివమణి, పవన్ పండు రంగ ఇంచార్జి హరి కృష్ణ ఎస్ ఎఫ్ ఎస్ ఇంచార్జి గురుదాస్ ,సోషల్ మీడియా నంద కిషోర్, హాస్టల్ ఇంచార్జి రాకేష్, విద్యార్థి శక్తి కన్వీనర్ సిద్దార్థ నగర కార్యవర్గ సభ్యులుగా సాయి వల్లభ ఓంకార్ ఆకాష్ జస్వంత్ లను ప్రకటించడం జరిగిందని అన్నారు

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి పౌరుడు పూనుకోవాలి

- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట జులై11(సాక్ష్యం న్యూస్ ) :** కేంద్రంబిజెపి పాలనలో భారత రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందని వాటి రక్షణ కోసం ప్రతి పౌరుడు కామ్రేడ్ ఓంకార్ త్యాగస్ఫూర్తితో ఉద్యమించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ సిపిఐ జిల్లా నాయకుడు అక్క పెల్లి రమేష్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు ఎలకంటి రాజేందర్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కల్లేపల్లి ప్రణయ్ దీప్ టీజెఎస్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ డిబిఆర్ఎస్ అందే రవి లు పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి నర్సంపేట మాజీ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా పౌర హక్కుల పరిరక్షణ ఓంకార్ పాత్ర అనే అంశంపై వామపక్ష కమ్యూనిస్టు సామాజిక ప్రజా సంఘాల బాధ్యులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని స్థానిక నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన వక్తలు ప్రసంగిస్తూ కేంద్రంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఈడి సిబిఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీ నాయకులను అక్రమంగా జైలులో పెట్టుతున్నదని అర్బన్ నక్సలైట్లని టెర్రరిస్టులని రకరకాల పేర్లతో నిర్బంధం ప్రయోగిస్తూ మావోయిస్టుల పేరుతో బూటకపు ఎన్ కౌంటర్లతో అడవిలో మూలవాసులైన ఆదివాసీలను కాల్చి చంపుతున్నారని ,అటవీ సంపద కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుటకు దోచిపెడుతూ అనేక కుట్రలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని మూడవ భాగంలో ఆర్టికల్స్ 14 నుంచి 24 లో పొందుపరచబడిన స్వేచ్ఛ సమానత్వ మత విద్య సాంస్కృతిక రాజ్యాంగ ప్రాథమిక హక్కులను కాలరాస్తూ పౌరులుగా స్వేచ్ఛగా జీవించలేని స్థితికి నెట్టివేస్తున్నారని 1975 ఎమర్జెన్సీ కంటే భిన్నంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తూ ప్రజాస్వామిక పత్రిక స్వేచ్ఛను సైతం హరించి వేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు కామ్రేడ్ ఓంకార్ పౌర హక్కులు శాంతిభద్ర సమస్యలపై అసెంబ్లీలో సుమారు రెండు గంటలకు పైగా మాట్లాడి ప్రజా పోరాటాల పరిరక్షణకై హక్కులకై గలమెత్తి చట్టసభలకు వన్నె తెచ్చి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని బూటకపు ఎన్ కౌంటర్లకు వ్యతిరేకంగా భార్గవ కమిషన్ వేయించి సాక్షులను ప్రవేశపెట్టి పాలకవర్గాల గుట్టు రట్టు చేసిన గొప్ప యోధుడు కామ్రేడ్ ఓంకార్ ని ఆయన పౌర హక్కుల రక్షణ కోసం చేసిన కృషి నేటికీ ఎంతో అనుసరణీయమన్నారు. ఈ క్రమంలో ప్రమాదంలో ఉన్న పౌర హక్కులను కాపాడుకునేందుకు వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆ దిశలో ప్రతి పౌరుడు ఉద్యమాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా నాయకులు కుసుంబ బాబురావు నాగెల్లి కొమురయ్య వంగల రాగసుధ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానంద%శీ% కలకోట్ల యాదగిరి దామ సాంబయ్య ఏఐఎఫ్డిఎస్ డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు కర్నే సాంబయ్య సింగరబోయిన కట్టయ్య జి అశోక్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారంలోని హిందూ స్మశాన వాటికను సందర్శించిన
# జాతీయ మానవ హక్కుల కమిషన్ మెంబర్ విజయ భారతి



**మచ్చ బొల్లారం జూలై 11 (సాక్ష్యం న్యూస్)** మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని హిందు స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన అక్రమ డంపింగ్ యార్డ్ ని తీసివేయాలని నిరసిస్తూ స్థానిక కాలనీ ప్రజలు అనేక సార్లు జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయగా,ఈ రోజు జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యురాలు విజయ భారతి స్మశాన వాటికను సందర్శించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ మండల తాసిల్దార్ రాములు, ఇతర అధికారుల సమక్షంలో కాలనీ వాసుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ యార్డ్ కి ఎలాంటి అనుమతులు లేకుండా హిందు స్మశాన వాటికలో ఏర్పాటు చేయడంపై జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు మండిపడ్డారు. తక్షణమే స్థానికుల ఇబ్బందులపై స్పందించి డంపింగ్ యార్డ్ లో జరిగే నిర్మాణాలను ఆపివేయలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విజయ భారతి మాట్లాడుతూ స్థానికుల నుండి అనేక ఫిర్యాదులతో ఈరోజు స్మశానవాటికను సందర్శించినట్లు తెలిపారు. ఈ విషయంపై అధికారులను అడిగి తెలుసుకున్నామని అధికారులు కూడా సానుకూలంగా స్పందించి జిహెచ్ఎంసి కమిషనర్ కి విషయం తెలియజేసి డంపింగ్ యార్డ్ తరలించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.

# వైసిపినేత, ఉప సర్పంచ్ హత్య

**శ్రీకాకుళం,జులై11(సాక్ష్యం):** శ్రీకాకుళం జిల్లాలో దారుణం చోటుచేసుకుం. ఎచ్చెర్ల మండలం ఫరీద్ పేట గ్రామానికి చెందిన వైసీపీ నేత, ఉప సర్పంచ్ సత్తారు గోపి దారుణ హత్యకు గిరయ్యి. కోయిరాల జంక్షన్ సమీపంలో గుర్తు తెలియని దుండగులు కొందరు గోపిపై రాడ్లు, కత్తులతో దాడి చేసి హత్య చేశారు. తల, మెడపై తీవ్ర గాయాలు కావడంతో గోపి అక్కడిక్కడే మృతి చెందాడు. రక్తపు మడుగులో పడిఉన్న గోపి మృతదేహం వద్ద కుటు-ంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. బైక్‌పై వెళ్తుండగా గోపిపై ఏడుగురు వ్యక్తుల దాడి చేసినట్లు-తెలుస్తోం. సత్తారు గోపి దారుణ హత్య నేపథ్యంలో జాతీయ రహదారిపై బంధువుల ఆందోళనకు దిగారు. దాంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయిం. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. సత్తారు గోపి హత్యపై కేసు నమోదు చేశారు. ఎంపీపీ మగతలవలస చిరంజీవి అనుచరుడే సత్తార్ గోపి. ఈ హత్యపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.


# పరామర్శల పేరుతో జగన్ దండయాత్ర

## మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శలు

**శ్రీసత్యసాయి,జులై11(సాక్ష్యం):**వైసీపీ అధినేత వైఎస్ జగన్ పర్యటనలపై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.. శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనలో మీడియాతో మాట్లాడిన ఆయన.. వైఎస్ జగన్ పరామర్శ పేరుతో దండయాత్రలు చేస్తున్నారని విమర్శించారు.. పోలీసులు రక్షణ ఇవ్వకపోతే ఇవ్వలేదంటారు.. ఎక్కువ మంది పోలీసులను పెడితే.. 2 వేల మంది పోలీసులను పెట్టారని మళ్లీ ఇప్పుడు కామెంట్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు.. 500 మంతో వెళ్లి రైతులను పరామర్శించాలని వైఎస్ జగన్‌కు చెప్పాం.. కానీ, ఆయన చేసిం ఏంటి? అంటూ మండిపడ్డారు. గత ఐదేళ్లలో రైతులు గురించి ఏ రోజైనా పట్టించుకున్నారా..? అని వైఎస్ జగన్‌ను నిలదీశారు మంత్రి సత్యకుమార్ యాదవ్.. 250 కోట్ల రూపాయలు మామిడి రైతుల కోసం ఈ ప్రభుత్వం కేటాయించిందని స్పష్టం చే శారు.. గతంలో ధరల స్థిరీకరణ ని అని ఏం చేశారు? అని ప్రశ్నించిన ఆయన.. వైఎస్ జగన్ రైతుల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు-గా ఉం అంటూ మండిపడ్డారు.. అసలు, గత ఐదేళ్లలో ధర్మవరం మున్సిపాలిటీ- గురించి పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు.. గత ప్రభుత్వంలో కేవలం వైసీపీ వారికి మాత్రమే లబ్ధి చేశారని ఆరోపించారు మంత్రి సత్యకుమార్ యాదవ్..

# జిఎస్టీ వసూళ్లలో రోల్ మాడల్‌గా ఉండాలి

## పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి - అధికారులకు సిఎం చంద్రబాబు సూచన



**అమరావతి,జులై 11(సాక్ష్యం):** జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమర్థమైన పన్ను వసూళ్ల పక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని.. దాన్ని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కేంద్ర-రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డేటా అనలిటిక్స్‌లాంటి సాంకేతికతను వినియోగించి పన్ను ఎగవేతలను అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర-రాష్ట్ర అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరగకుండా చూసుకోవా లన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదైందని అధికారులు ఆయనకు వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు- కానున్న జీఎస్టీ -ట్రైబ్యునళ్ల ద్వారా పన్ను వివాదాలు పరిష్కారమవుతాయని తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమి కేటాయించాలని కేంద్ర అధికారులు సీఎంకు విన్నవించారు.

# మరింత ఉన్నతంగా తిరుమల శ్రీవారి సేవ

## గ్రూప్ సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ

## టిటిడి ఇవో శ్యామలరావు వెల్లడి

**తిరుమల,జులై 11(సాక్ష్యం):** సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని టిటిడి ఇవో శ్యామలరావు అన్నారు. శ్రీవారి సేవ స్వచ్ఛంద వ్యవస్థలో తీసుకురానున్న సంస్కరణలపై తితిదే ఈవో శ్యామలరావు సమీక్ష నిర్వహించారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అధికారులతో సమావేశమయ్యారు. త్వరలో ప్రారంభించనున్న ప్రొఫెషనల్, ఎన్‌ఆర్‌ఐ, గ్రూప్ సూపర్‌వైజర్ సేవల కార్యాచరణ పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. ఐఐఎం అహ్మదాబాద్ బృందంతో గ్రూప్ సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొంంచాలని అధికారులను ఈవో ఆదేశించారు. గ్రూప్ సూపర్‌వైజర్ల కోసం రూపొంంచిన అప్లికేషన్‌ను ఐటీ- విభాగం అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎన్‌ఆర్‌ఐ సేవ, ప్రొఫెషనల్ సేవలను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, ఎన్‌ఆర్‌ఐ సేవలను విస్తరించేందుకు ఏపీ ఎన్‌ఆర్‌టీ- సంస్థతో సంప్రదింపులు జరపాలని అధికారులను ఈవో ఆదేశించారు. మరోవైపు తిరుమలలో భద్రతా ప్రణాళికలపైనా ఈవో సమీక్ష నిర్వహించారు. భక్తుల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎల్‌అండ్‌టీ- సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. భద్రతా వ్యవస్థను మరింత ఆధునికీకరించడంపై ఎల్‌అండ్‌టీ- ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మరో 40 ఏళ్లకు సరిపడా ప్రణాళికలు రూపొందించాలని వారికి ఈవో సూచించారు.

# ప్రజల్లో చైతన్యం తేవడంలో మీడియాకీలకం

## యోగాంధ్ర విజయవంతం నేపథ్యంలో కలెక్టర్

**విజయవాడ,జులై 11(సాక్ష్యం)** రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్ వే అయిన విజయవాడను సిటీ-ఆఫ్ విక్టరీగా తీర్చిదిద్దేందుకు, ఎన్‌టీఆర్ జిల్లా సమగ్రాభివృద్ధిలో మీడియా పాత్ర కీలకమని, యోగాంధ్ర వంటి వివిధ అంశాలపై ప్రజల్లో చైతన్యం తేవడంలో మీడియా చేస్తున్న కృషి అనిర్వచనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర విజయవంతం నేపథ్యంలో శు క్రవారం నగరంలోని గురునానక్ కాలనీ శుభలగ్నం వేదికలో జరిగిన మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య ఆంధ్ర.. స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన శగా గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన యోగాంధ్ర విజయవంతానికి మీడియా విశేష కృషిచేసిందని.. వైబ్రెంట్ విజయవాడతో పాటు- జిల్లా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించేందుకు ఇదేవిధమైన చేయూత నంంచాలని పేర్కొన్నారు. మీడియా వార్తలు, కథనాలతో ప్రజల్లో యోగా ఔన్నత్యంపై మంచి అవగాహన ఏర్పడిందని, యోగాంధ్ర కార్యక్రమ రూపకల్పన ఉద్దేశాలు, లక్ష్యాలు ప్రజలకు చేరువచేసేందుకు దోహదం చేశాయన్నారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అపార అవకాశాలున్న నేపథ్యంలో కొత్త టూరిజం సర్క్యూట్లపై దృష్టిపెడుతున్నామని, -టె-ంపుల్ టూరిజం, ఎకో టూరిజం అభివృద్ధికి దార్శనిక ప్రణాళికలు రూపొంంచామని వివరించారు. మూలపాడు బటర్÷-లపై పార్క్- జీవవైవిధ్య పార్కు, బుద్ధిస్ట్ సర్క్యూట్, కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్ తదితరాలకు కృషిచేస్తున్నట్లు- వివరించారు. ఎ÷-లోటింగ్ యోగా, త్రికోణ ఆసనాల్లో ప్రపంచ రికార్డులు సాధించిన టీ-మ్ ఎన్‌టీ-ఆర్ సాథ, కలెక్టర్ డా. జి.లక్ష్మీశను జర్నలిస్టులు సత్కరించారు. కార్యక్రమంలో డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డీపీఆర్‌వో ఎస్.మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, ప్లసిటీ- సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్, వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# యానాంలో చిక్కి పులస: వేజీ 15వేలు పలికిన ధర

**కాకినాడ,జులై11(సాక్ష్యం):** పుస్తెలు అమ్మైనా సరే.. పులస తినాలి' అనే నానుడి గోదావరి జిల్లాలో బాగా వినిపిస్తుంటు-ం. 'పులస' చేప దొరకడం చాలా అరుదు కాబట్టే.. జీవితంలో ఒక్కసారైనా పులసను తినాలని భావిస్తుంటారు. నదీ ప్రవాహానికి అతి వేగంగా ఎదురీదడం ఈ చేప ప్రత్యేకత. అంతేకాదు ఈ చేప ఎంతో రుచికరంగా కూడా ఉంటుం. అందుకే వేలంలో ఎంత ధర పెట్టడానికైనా జనాలు వెనుకాడరు. ఇప్పటికే ఎన్నో పులస చేపలు రికార్డు ధరలో అమ్ముడుపోయాయి. గోదావరి నదికి వరదలు వచ్చే సమయంలో పులస చేపల సీజన్ ఆరంభం అవుతుం. ఈ ఏడా కూడా గోదావరికి వరద నీటి తాకిడి పెరిగిం. దాంతో పులస చేపల సీజన్ మొదలైం. ఎర్ర నీరు ఉ ధృతంగా రావడంతో పులసలు ఎదురీదుతూ వస్తున్నాయి. ఇప్పటికే గోదావరి తీరానికి సమీపంలో ఉండే యానాం ప్రాంతంలో తొలి పులస చేప చిక్కిం. మూడు రోజుల క్రితం యానాం ఫిష్ మార్కెట్‌లో పులస రూ.4000 ధర పలికిం. శుక్రవారం మరో పులస చేప మత్స్యకారులకు దొరికిం. పులస ప్రియులు వేలంలో పోటీ- పడ్డారు. దాంతో కేజీ ధర రూ.15000 పలికిం. యానాంలో పులసల సందడి మొదలవడంతో మత్స్యకారుల పంట పండుతోంది.

# తాట తీస్తానన్న పవన్ ఎక్కడ

## కాకినాడ ఘటనపై వైకాపా నేత కళ్యాణి

**అమరావతి,జులై 11(సాక్ష్యం):** మహిళల మీద చెయ్యి వేస్తే తాట తీస్తా అన్న డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి విమర్శలు చేశారు. 50 మంది మహిళను నెల రోజుల నుంచి వేధిస్తే.. పవన్ కళ్యాణ్ గారు ఏం చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నించారు. టీడీపీ నేతల మద్దతుతో మహిళలు, చిన్నారులపై హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. హోం మంత్రి వంగలపూడి అనిత నివాసానికి కూత వేటు- దూరంలో డ్రగ్స్ దొరకడం దారుణ ఘటన అని వరుదు కళ్యాణి పేర్కొన్నారు. కాకినాడ జీజీహెచ్ రంగరాయ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న ఘటనపై ఆమె ధ్వజమెత్తారు. కాకినాడ జీజీహెచ్‌లో కీచక పర్వం జరిగిం. ల్యాబ్ అసిస్టెంట్ చేతిలో నెల రోజులకు పైగా వేంపులకు గురయ్యారు. నేను చెప్పినట్లు- చేయకపోతే ఫెయిల్ చేస్తానని ల్యాబ్ అసిస్టెంట్ బెదిరించాడు. మహిళల మీద చెయ్యి వేస్తే తాట తీస్తా అన్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్క?. 50 మంది మహిళలను నెల రోజుల నుంచి వేధిస్తే.. ఏమి చర్యలు తీసుకున్నారు. టీ-డీపీ నేతల మద్దతుతో మహిళలు, చిన్నారులపై హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నాయి. ఈ దుర్మార్గాలు హోమ్ మంత్రి అనిత కంటికి కనిపించవా?. పోలీస్ వ్యవస్థను కక్షియ సాధింపు చర్యలకు ప్రభుత్వం వాడుతుం. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా పెరిగిపోయిం. హోం మంత్రి నివాసానికి కూత వేటు- దూరంలో డ్రగ్స్ దొరికాయి' అని వరుదు కళ్యాణి మండిపడ్డారు.

# 12,14 తేదీలలో ఢిల్లీలో జర్నలిస్టుల సమావేశాలు







**హైదరాబాద్, జులై 11(సాక్ష్యం):**దదేశ రాజధాని ఢిల్లీలో ఈనెల 12వ తేదీన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) వర్కింగ్ కమిటీ సమావేశం,14న నేషనల్ పెన్షన్ స్కీం పై సీనియర్ జర్నలిస్టుల సమావేశం జరుగుతుందని ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు. ఈనెల 12న ఢిల్లీలోని కాన్స్టిట్యూషనల్ క్లబ్ ఆఫ్ ఇండియా భవన్ లో ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సమావేశం, ఐఎఫ్ డబ్ల్యూజే అధ్యక్షుడు దివంగత కె. విక్రమ్ రావు సంతాపసభ జరుగుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ వ్యవహారాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా 14వ తేదీన కేరళ భవన్ లో నేషనల్ పెన్షన్ స్కీంపై సీనియర్ జర్నలిస్టుల ఫోరం సమావేశం జరుగుతుందని, ఇందులో పెన్షన్ స్కీంపై చర్చ జరుగుతుందని వారు తెలిపారు. దేశవ్యాప్తంగా 60 ఏళ్ళకు పైబడిన రిటైర్డ్ జర్నలిస్టులకు కేంద్ర ప్రభుత్వం జాతీయ పెన్షన్ స్కీం ప్రవేశపెట్టాలనే డిమాండ్ తో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ సమావేశాల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన సీనియర్ జర్నలిస్టులు పాల్గొంటారని,తెలంగాణ రాష్ట్రం నుంచి సమావేశాల్లోపాల్గొనేందుకు ప్రతినిధి బృందం శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుండి ఢిల్లీకి బయలుదేరినట్లు తెలిపారు. తమతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్,నేషనల్ కౌన్సిల్ సభ్యులు కంతేటి రమాదేవి, మహ్మద్ రఫీ తదితరులు సమావేశాల్లో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. సమావేశాల అనంతరం ప్రతినిధి బృందం పెన్షన్ స్కీం, జర్నలిస్టుల రైల్వే పాస్ పునరుద్ధరణ, జర్నలిస్టుల ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్ల పై సంబంధిత కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## పశువైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన
# జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య

**కౌడిపల్లి జులై 11(సాక్ష్యం):** కౌడిపల్లి ప్రాతమిక పశువైద్యశాలను మెదక్ జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్పిటల్ లోని పలు రిజిస్టర్ లు హెచ్ యెస్,బిక్యూ, ఎల్ యెస్ డి. వ్యాక్సిన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని పశువైద్య లు సిబ్బంది సమయపాలన పాటించి రైతులు అందుబాటులో ఉ ండాలని సీజనల్ వ్యాధుల పట్ల,అకాల వర్షాల కారణంగా పిడుగులు పడే అవకాశం ఉందని వర్షాలు కురిసే సమయంలో చెట్ల కింద పశువులను ఉంచకుండ అప్రమత్తంగా ఉండాలని సూచించారు .ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారిని డాక్టర్ పర్వీన్ పాతిమా,వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలని
# కూరెల్లి నాగరాజ్ గౌడ్ వినతి





**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 11** డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం లాలాపేట్ జలమండలి మేనేజర్ మురళి కి లాలపేట్ కు చెందిన పలువురు వినతి పత్రాన్ని అందజేశారు. వివేకానంద విగ్రహం నుండి లాలాపేట్ లేబర్ అడ్డా మెయిన్ రోడ్ వరకు డ్రైనేజీ నీరు నిరంతరం ప్రవహించడం తో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని మేనేజర్ కు ఫిర్యాదు చేశారు. గత కొంతకాలంగా తరచుగా ఈ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య ఎలా ఉంటుందని మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో వచ్చే బోనాలు పండుగను దృష్టిలో ఉంచుకుని వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని లాలాపేట వాసులు మేనేజర్ ను కోరారు. అందుకు మేనేజర్ మురళి మాట్లాడుతూ సోమవారం నుండి మరమతు పనులను ప్రారంభిస్తామని చెప్పడం జరిగిందని నాగరాజు గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మాడ.శైలేందర్, కురెల్లి.నాగరాజ్ గౌడ్, సుదర్శన్, ప్రశాంత్, శరత్,బాల్‌రాజ్ తదితరులు ఉన్నారు.

# పాత కక్షలే కారణమా..?

- మానవత్వం మంట కలిసిన వేళ
- అతి కిరాతకంగా కళ్ళు సీసాతో పొడిచి అన్నను చంపిన తమ్ముడు
- వసూరాం తాండ లో విషాదం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ గౌస్








**కొల్చారం జులై 11(సాక్ష్యం):** పేగు బంధం మానవ ఆర్థిక సంబంధాలు విషయాలతో మంటగలుస్తున్నాయి. ఓకే తల్లి కి జన్మించిన అన్నదమ్ములే కొట్టుకొని చస్తున్నారు. ఇలాంటి సంఘటన శుక్రవారం మధ్యాహ్నం కొల్చారం మండలం అంసాన్ పల్లి కల్లు డిపో వద్ద జరిగింది. . అంసాన్ పల్లి వసురాం తండా కు చెందిన రామావత్ మంఖ్య (45) ను అతని సోదరుడు మోహన్ కు గ్రామంలోని కళ్ళు డిపో వద్ద మద్యం మత్తులో ట్రాక్టర్ అద్దె డబ్బులు విషయంలో గొడవ జరిగింది. దీంతో మోహన్ కళ్ళు సీసా తో మంఖ్య మెడపై పొడిచి చంపాడు .చనిపోయిన తర్వాత కూడా మంఖ్య తలకు చేతి రుమాలతో ఉరివేసి ఇస్టారీతిగా కొట్టాడు. వెంటనే స్థానికులు 108 లో మెదక్ ఏరియా ఆసుపత్రి కి తరలించారు. అక్కడ చూసిన డ్యూటీ డాక్టర్ మంఖ్యా మరణించాడని తెలిపారు. ప్రత్యక్ష సాక్షులు పోలీసుల కథనం ప్రకారం మృతుడు మంఖ్యా మంత్రాలు చేసి తన కూతురుని పొట్టన బెట్టుకున్నాడని సోదరుడు రామావత్ మోహన్ ఆగ్రహం తో కల్లుసీసాతో చెవి భాగంలో పొడిచి చంపారని దీనికి పాతకక్షలే కారణమని తెలిపారు. పాత-కక్ష్యలు మనస్సులో పెట్టుకొని నా భర్తను చంపాలనే ఉద్దేశ్యంతో టాక్టర్ తో దున్నిన పోలం - డబ్బులు. మరియు పాతవి కక్షలు మనసులో పెట్టుకొని గనేట్ రాయితో మర్మంగాలపై కొట్టడంతో తుది శాశ్వ విడిచారాని మృతుని భార్య పిర్యాదు లో పేర్కొంది. సంఘటన స్థలాన్ని మెదక్ రూరల్ సిఐ రాజ శేఖర్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ గౌడ్ హుటా హుటిన చేరుకొని పరిశీంచారు. అతి కిరాతకంగా అన్నను చంపిన రామావత్ మోహన్ పోలీస్ స్టేషన్ వెళ్లి లొంగిపోయాడు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# వరుస బంతుల్లో ఐదు వికెట్లు

క్రికెట్ మ్యాచ్‌లో ఓవర్‌లో ఒక వికెట్ పడగొట్టడం కోసం బౌలర్లు ఎంతో శ్రమిస్తారు. ఒక్కోసారి సింగిల్ ఓవర్‌లోనే రెండు, మూడు వికెట్లు కూడా కూల్చుతారు. అలా అప్పుడప్పుడు హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టి సత్తా చాటుకున్న సందర్భాలూ మనం చూశాం. కానీ వరుస బంతుల్లో ఓ బౌలర్ ఐదు వికెట్లు పడగొడితే అది రికార్డే కదూ! ఇలాంటి అరుదైన సంఘటన నిజంగానే నమోదైంది. ఐర్లాండ్‌కు చెందిన ఆల్ రౌండర్ కర్టిస్ కాంఫర్ ప్రపంచ క్రికెట్‌లో చరిత్ర సృష్టించాడు. అతడు ఇంటర్- ప్రావిన్షియల్ %u%20 ట్రోఫీలో ఈ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ సాధించాడు. ఈ టోర్నీలో రీసెంట్‌గా నార్త్ వెస్ట్ వారియర్స్- మున్స్టర్ రెడ్స్ మధ్య జులై 10న మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌కు డబ్లిన్‌లోని శాండీమౌంట్‌లోని పెంబ్రోక్ క్రికెట్ క్లబ్ వేదికైంది. ఈ మ్యాచ్‌లోనే కర్టిస్ కాంఫర్ అరుదైన ఘనత సాధించి, ప్రపంచ రికార్డుల్లోకెక్కాడు. 189 పరుగుల ఛేదనలో నార్త్ వెస్ట్ వారియర్స్ 11.4 ఓవర్లకు 87-5 స్కోర్‌తో ఉంది. ఈ ఓవర్‌లో చివరి రెండు బంతుల్లో కాంఫర్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత 12వ ఓవర్‌లో ఒక పరుగు వచ్చింది. దీంతో వారియర్స్ జట్టు 13 ఓవర్లకు 88–7తో నిలిచింది. 14వ ఓవర్‌లో కాంఫర్ మళ్లీ బంతి అందుకున్నాడు. ఈ ఓవర్లో తొలి మూడు బంతుల్లో మూడు వికెట్లు కూల్చి వారియన్స్‌ను 88 పరుగులకే ఆలౌట్ చేశాడు.అలా ఒక్క పరుగు తేడాలో వారియర్స్ జట్టు చివరి ఐదు వికెట్లు కోల్పోయింది. కాంఫర్ దెబ్బకు నలుగురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. దీంతో కాంఫర్ హ్యాట్రిక్ నమోదు చేయడమే కాకుండా, వరుస 5 బంతుల్లో 5 వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్‌గానూ రికార్డు సృష్టించాడు. ఫలితంగా మున్స్టర్ రెడ్స్ 100 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఈ మ్యాచ్‌లో 2.3 ఓవర్లు బౌలింగ్ చేసిన కాంఫర్ 16 పరుగులిచ్చి 5 వికెట్లు నేలకాల్చాడు. వరుసగా ఐదు బంతుల్లో ఐదు వికెట్లు తీసిన తొలి పురుష క్రికెటర్‌గా కాంఫర్ రికార్డ్ కొట్టాడు. అయితే గతంలో మహిళల క్రికెట్‌లో జింబాబ్వేకు చెందిన ఆల్ రౌండర్ కెలిస్ న్ధ్లోవు ఈ ఫీట్ సాధించింది. ఆమె 2024లో డొమెస్టిక్ %u%20 టోర్నమెంట్‌లో ఈగల్స్ జట్టుపై 5 బంతుల్లో 5 వికెట్లు తీసింది. కాగా, కాంఫర్ గతంలో 2021 టీ20 ప్రపంచ కప్ సందర్భంగా నెదర్లాండ్స్‌పై నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు పడగొట్టాడు.



# దేశ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి

- ఆటగాళ్లకు కుటుంబం ముఖ్యమే
- మనం సెలవుల కోసం విదేశాలకు రాలేదు
- గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు

గత ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా ఘోర పరాభవాన్ని చవిచూడడంతో బీసీసీఐ కొన్ని కఠిన నిబంధనలను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అందులో జట్టు విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు ఎక్కువ సమయం కుటుంబానికి కాకుండా ఆటకే కేటాయించాలని బీసీసీఐ స్పష్టం చేసింది. ప్రస్తుతం టీమిండియా ఇంగ్లండ్ జట్టుతో టెస్ట్ సిరీస్ ఆడుతోంది. ఈ టెస్ట్ సిరీస్ కు ముందు గంభీర్ తన తల్లికి అనారోగ్యం దృష్ట్యా స్వదేశానికి వచ్చి వెంటనే ఇంగ్లాండ్ చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టీమిండియా ప్రధాన కోచ్ బీసీసీఐ నిబంధనలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఛతేశ్వర్ పుజారాతో జరిగిన ఇంటర్వ్యూలో కీలక అభిప్రాయాలను పంచుకున్నాడు. ఆటగాళ్లకు కుటుంబం ముఖ్యమే అయినా.. దేశ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డారు. మనం సెలవుల కోసం విదేశాలకు రాలేదని.. దేశం కోసం ఆడేందుకు వచ్చామని అన్నారు. ఏదైనా పర్యటనకు వెళ్లినప్పుడు డ్రెస్సింగ్ రూమ్‌లో చాలా తక్కువ మందితో ఆ అవకాశం ఉంటుందని.. వారితో పని చేసి దేశం గర్వపడేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉంటుందన్నారు. కుటుంబానికి సమయం కేటాయించాలి.. కానీ దేశం కోసం ఆడేందుకు వచ్చినప్పుడు దృష్టి అంతా ఇక్కడే ఉండాలన్నారు. తన వరకు ఈ లక్ష్యమే ఎక్కువ అని గంభీర్ చెప్పుకొచ్చారు. మనకు ప్రతిరోజు పోరాటమేనని.. దేశం కోసం ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు ఇది తప్పదన్నారు. మన విజయాలలో కుటుంబాల పాత్ర కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. ఆటగాళ్ల దృష్టంతా పూర్తిగా ఆటపైనే ఉండాలని ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డారు.గతంలో ఈ బీసీసీఐ నిబంధనపై స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ విభిన్నంగా స్పందించాడు. కాస్త అసహనం కూడా వ్యక్తం చేశాడు. దీని వల్లే కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయి ఉంటాడని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. సురేష్ రైనా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, విదేశీ పర్యటనలకు కుటుంబ సభ్యులను అనుమతించకూడదని భారత జట్టు యాజమాన్యం విధించిన నిషేధమే కోహ్లీ, రోహిత్ టెస్టు క్రికెట్ నుండి రిటైర్ అవ్వడానికి కారణమని పేర్కొన్నాడు. ఇది మళ్లీ వివాదానికి దారితీసింది. ప్రస్తుతం బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఉండి ఉంటే మరిన్ని రికార్డులు సృష్టించేవారని చాలా మంది విమర్శిస్తున్నారు.



# అత్యధికసార్లు ఐదు వికెట్ల ఘనత..

## చరిత్ర సృష్టించిన జస్ప్రీత్ బుమ్రా

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)ల్లో అత్యధికసార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్- సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా (5/74) ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. జస్ప్రీత్ బుమ్రాకు డబ్ల్యూటీసీలో ఇది 12వ ఐదు వికెట్ల ఘనత. ఈ క్రమంలో అతను రవిచంద్రన్ అశ్విన్ రికార్డ్‌ను అధిగమించాడు. రవిచంద్రన్ అశ్విన్ 11 సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు.ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోరూట్‌ను అత్యధికసార్లు ఔట్ చేసిన బౌలర్‌గా కూడా బుమ్రా రికార్డ్ సాధించాడు. ఈ క్రమంలో ప్యాట్ కమిన్స్ రికార్డ్‌ను బుమ్రా అధిగమించాడు. లార్డ్స్ టెస్ట్‌లో సెంచరీతో చెలరేగిన జోరూట్‌ను బుమ్రా క్లీన్ బౌల్డ్ చేశాడు. టెస్ట్‌ల్లో అతన్ని ఔట్ చేయడం బుమ్రాకు 11వ సారి కాగా.. అంతర్జాతీయ క్రికెట్‌లో 15వ సారి. వన్డేల్లో మూడు సార్లు ఔట్ చేసిన బుమ్రా.. టీ20ల్లో ఒకసారి పెవిలియన్ చేర్చాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో జోరూట్‌ను ప్యాట్ కమిన్స్ 14సార్లు ఔట్ చేశాడు. టెస్ట్‌ల్లో అతన్ని 11 సార్లు పెవిలియన్ చేర్చిన కమిన్స్.. వన్డేల్లో మరో మూడు సార్లు ఔట్ చేశాడు. ఈ జాబితాలో జోష్ హాజెల్ వుడ్(13), రవీంద్ర జడేజా(13), ట్రెంట్ బౌల్ట్(12) తర్వాతి స్థానాల్లో నిలిచారు.ఓవర్‌నైట్ స్కోర్ 251/4తో రెండో రోజు



ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులకే ఆలౌటైంది. జోరూట్(199 బంతుల్లో 10 ఫోర్లతో 104) సెంచరీతో రాణించగా.. జెమీ స్మిత్(56 బంతుల్లో 6 ఫోర్లతో 51), బ్రైడన్ కార్స్(83 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 56) హాఫ్ సెంచరీలతో రాణించారు. బెన్ స్టోక్స్(44), ఒలీ పోప్(44) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా(5/74) ఐదు వికెట్లు తీయగా.. మహ్మద్ సిరాజ్(2/85), నితీష్ కుమార్ రెడ్డి(2/62) రెండేసి వికెట్లు పడగొట్టారు.రవీంద్ర జడేజా ఓ వికెట్ తీశాడు. ఒక్క పరుగు వ్యక్తిగత స్కోర్ వద్ద జెమీ స్మిత్ ఇచ్చిన క్యాచ్‌ను కేఎల్ రాహుల్ నేలపాలు చేయడం టీమిండియా కొంపముంచింది. ఈ అవకాశంతో చెలరేగిన అతను 8వ వికెట్‌కు బ్రైడన్ కార్స్‌తో కలిసి 84 పరుగులు జోడించాడు. జెమీ స్మిత్ క్యాచ్ పట్టి ఉంటే ఇంగ్లండ్ 300 పరుగులకే ఆలౌటయ్యేది. బుమ్రా అందించిన ఆరంభాన్ని చెత్త ఫీల్డింగ్‌తో భారత ఆటగాళ్లు నాశనం చేసుకున్నారు.

## ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా ఫీల్డింగ్ వైఫల్యం

ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా ఫీల్డింగ్ వైఫల్యం కొనసాగుతోంది. లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లోనూ భారత ఆటగాళ్లు కీలకమైన క్యాచ్‌లను నేలపాలు చేశారు. రెండో రోజు ఆట తొలి సెషన్‌లోనే భారత ఆటగాళ్లు నాలుగు క్యాచ్‌లు వదిలేయడం గమనార్హం. ముఖ్యంగా రెండు రోజు ఆట ప్రారంభంలో టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ వదిలేసిన క్యాచ్ జట్టుకు తీవ్ర నష్టం చేసింది. మహమ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో ఇంగ్లండ్ డేంజరస్ బ్యాటర్ జెమీ స్మిత్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను స్లిప్‌లో కేఎల్ రాహుల్ అందుకోలేకపోయాడు. మహమ్మద్ సిరాజ్ వేసిన 87 ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది.ఈ క్యాచ్‌ను రాహుల్ పట్టి ఉంటే జెమీ స్మిత్ ఒక్క పరుగుకే వెనుదిరిగేవాడు. కానీ ఈ అవకాశంతో అతను క్రీజులో పాతుకుపోయాడు. ఈ ఓవర్‌కు ముందే బుమ్రా.. బెన్ స్టోక్స్(44) క్లీన్ బౌల్డ్ చేశాడు. రాహుల్ క్యాచ్ వదిలిన తర్వాతి ఓవర్‌లో వరుసగా రెండు వికెట్లు తీశాడు. జెమీ స్మిత్ కూడా ఔటై ఉంటే ఇంగ్లండ్ తొలి సెషన్‌లోనే ఔటయ్యేది. కానీ రాహుల్ ఇచ్చిన లైఫ్‌తో స్మిత్ చెలరేగాడు. దూకుడుగా ఆడి 102 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. బ్రైడన్ కార్స్‌తో కలిసి 8వ వికెట్‌కు అజేయంగా 82 పరుగులు జోడించాడు. దాంతో ఇంగ్లండ్ 353/7 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. తొలి రోజు ఆటలో భారత ఆటగాళ్లు మూడు క్యాచ్‌లు నేలపాలు చేశారు. బుమ్రా బౌలింగ్‌లో బెన్ డకెట్ ఇచ్చిన కష్టతరమైన క్యాచ్‌ను పంత్ అందుకోలేకపోయాడు. నితీష్ బౌలింగ్‌లో ఒలీ పోప్ క్యాచ్‌ను గిల్ చేజార్చాడు. సిరాజ్ బౌలింగ్‌లో ఒలీ పోప్ ఇచ్చిన మరో క్యాచ్‌ను రాహుల్ అందుకోలేకపోయాడు.

# వైభవ్ టీమిండియాలో అరంగేట్రం చేయడం కష్టమే..

భారత క్రికెట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ.. ఇంగ్లాండ్‌లో జరిగిన యూత్ వన్డే క్రికెట్‌లో పేలుడు బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. ఆతిథ్య ఇంగ్లాండ్ అండర్-19తో జరిగిన ఈ సిరీస్‌లో వైభవ్ 5 మ్యాచ్‌ల్లో 355 పరుగులు చేశాడు. ఇందులో 29 సిక్సర్లు, 30 ఫోర్లు ఉన్నాయి. ఇంతటి పేలుడు బ్యాటింగ్ చేసినప్పటికీ, వైభవ్ సూర్యవంశీకి ప్రస్తుతం టీమిండియాలో చోటు దక్కడం కష్టమే.వైభవ్ సూర్యవంశీ.. భారత సీనియర్ జట్టుకు ఎంపిక కావడానికి మరో ఏడాది వేచి చూడాల్సి ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఐసీసీ కొత్త నియమం. వైభవ్ సూర్యవంశీకి ఇప్పుడు 14 సంవత్సరాలు. ఐసీసీ నిబంధనల ప్రకారం, జాతీయ జట్టుకు ఆడే ఆటగాడికి కనీసం 15 సంవత్సరాలు నిండాలి.2020లో, ఐసీసీ అంతర్జాతీయ క్రికెట్ కోసం కనీస వయస్సు నియమాన్ని రూపొందించింది. దీని ప్రకారమే జాతీయ ఆటగాళ్లను ఎంపిక చేస్తారు. వైభవ్ సూర్యవంశీ ప్రస్తుత వయస్సు 14 సంవత్సరాలు. అంటే వచ్చే ఏడాది మార్చి 27 నాటికి అతనికి 15 సంవత్సరాలు నిండుతాయి. అప్పుడే అతను జాతీయ జట్టుకు అర్హత సాధిస్తాడు.గతంలో అంతర్జాతీయ క్రికెట్ ఆడటానికి కనీస వయోపరిమితి ఉండేది కాదు. దీని కారణంగా, పాకిస్తాన్‌కు చెందిన హసన్ రాజా కేవలం 14 సంవత్సరాల 227 రోజుల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ప్రస్తుత పరిస్థితిలో, వైభవ్ సూర్యవంశీ ఈ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడం కష్టం.కానీ ప్రస్తుతం భారత టీ20 జట్టులో చోటు కోసం భారీ సంఖ్యలో ఆటగాళ్లు ఎదురుచూస్తున్నారు. అందువల్ల, బీసీసీఐ అలాంటి అద్భుత చేసే అవకాశం లేదు. దీని కారణంగా, వైభవ్ సూర్యవంశీ భారతదేశం తరపున అంతర్జాతీయంగా అరంగేట్రం చేయడానికి కనీసం ఒక సంవత్సరం వేచి ఉండాల్సి ఉంటుంది.

# భారత వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్!

## జాతీయ మీడియాలో వార్తలు

భారత వన్డే జట్టు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ త్వరలో బాధ్యతలు చేపట్టబోతున్నారంటూ జాతీయ మీడియాలో వార్తలు వస్తుండడం భారత క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. శ్రీలంక జట్టుతో



జరగబోయే వన్డే సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ వహిస్తాడని వార్తలు వస్తున్నాయి. అలాగే గిల్ కు టీ20 వైస్ కెప్టెన్సీని కూడా అప్పగిస్తారని ఊహాగానాలు వెలువడుతున్నాయి. దీనిపై ప్రస్తుత వన్డే కెప్టెన్ రోహిత్ శర్మతో బీసీసీఐ చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.టెస్ట్ క్రికెట్‌లో రోహిత్ శర్మ ఫామ్ కోల్పోవడంతో అతని టెస్ట్ కెరీర్ ముగియడం అనివార్యమని అంతా భావించారు. ఆస్ట్రేలియా పర్యటనలో పేలవ ప్రదర్శన తర్వాత ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్ శర్మ టెస్టుల నుంచి తప్పుకున్నాడు. కెప్టెన్‌గా రోహిత్ శర్మ అనేక గొప్ప విజయాలను అందించినప్పటికీ బ్యాటర్‌గా టెస్టుల్లో అంత గొప్పగా రాణించలేకపోయాడు. 2027 ప్రపంచ కప్ ను దృష్టిలో ఉంచుకొని రోహిత్, కోహ్లీ వన్డేలలో కొనసాగాలని నిర్ణయించుకున్నారు. వన్డేలలో రోహిత్ శర్మ అద్భుతమైన రికార్డు కలిగి ఉన్నందున కెప్టెన్‌గా కొనసాగుతాడని అందరూ ఊహించారు. అయితే ఒక ప్రముఖ జర్నలిస్ట్ సోషల్ మీడియా వేదికపై చేసిన పోస్ట్ ప్రకారం.. టీమిండియా తదుపరి వన్డే సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు తెలిపారు. టెస్టుల్లో టీమిండియా పగ్గాలు చేపట్టిన గిల్.. రోహిత్ నుంచి వన్డే సారథ్య బాధ్యతలను కూడా తీసుకోనున్నట్లు చెప్పారు. ఈ పోస్ట్ సోషల్ మీడియా వేదికగా వైరల్ అయింది. దీనిపై ప్రస్తుతం నెట్టింట జోరుగా చర్చ జరుగుతోంది. దీనికి చాలా మంది మద్దతు తెలపగా.. మరికొందరు ఆశ్చర్యపోయారు.ఈ లోపు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్ జట్టుతో జరిగే వన్డే సిరీస్‌కు తిరిగి రావాల్సి ఉంది. కానీ బీసీసీఐ, బీసీబీ పరస్పర నిర్ణయంతో ఈ సిరీస్‌ను వచ్చే ఏడాదికి వాయిదా వేశారు. ఈ సీనియర్ ఆటగాళ్లు నవంబర్‌లో టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లినప్పుడు తిరిగి వన్డేలలో ఆడనున్నారు. ప్రపంచ కపకు ముందు భారత్ కొన్ని వన్డేలు మాత్రమే ఆడనుంది. కాబట్టి ఈ స్టార్ ఆటగాళ్ల ఫిట్‌నెస్, ఫామ్‌లో ఉండటం వారికి పెద్ద సవాలుగా మారనుంది.

# ఆసియా కప్ 2025 రద్దు అయ్యే అవకాశం!!?

ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 5 నుంచి ప్రారంభం కావచ్చు, కానీ అంతకు ముందు, జులై 24న ఢాకాలో జరగనున్న ఏసీసీ సమావేశంలో బీసీసీ, శ్రీలంక క్రికెట్ పాల్గొనకపోవడం వల్ల టోర్నమెంట్ జరగడంపై ప్రశ్నలు తలెత్తాయి. ఏసీసీ సమావేశం ఢాకాలో జరగడంపై బీసీసీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ ప్రస్తుతం ఏసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు. భారత జట్టు బంగ్లాదేశ్ పర్యటనను నిరవధికంగా వాయిదా వేయాలని బీసీసీఐ ఇటీవల బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ)ని ఒప్పించింది. ఈ పర్యటన ఆగస్టులో జరగాల్సి ఉంది. కానీ ఏసీసీ ఢాకాలో తన సమావేశాన్ని నిర్వహించాలని ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితి బాగా లేనందున బీసీసీఐ సంతోషంగా లేదు. ఆసియా కప్ నిర్వహణపై బీసీసీఐ మౌనం వహించడం స్పాన్సర్లను, ప్రసారకర్తలను గందరగోళానికి గురి చేసిందని నివేదికలు చెబుతున్నాయి. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) హైబ్రిడ్ మోడల్‌పై అంగీకరించిందని, దీని కింద పాకిస్తాన్ వేరే దేశంలో ఏదైనా అంతర్జాతీయ టోర్నమెంట్‌లో భారతతో మ్యాచ్‌లు ఆడుతుందని నివేదిక పేర్కొంది. భారతదేశం ఇప్పటికీ ఈ టోర్నమెంట్‌ను నిర్వహించాలని యోచిస్తోందా అని తెలుసుకోవడానికి ఏసీసీ అధికారికంగా బీసీసీఐని విచారించింది.సభ్య దేశాలన్నీ తమ ఏర్పాట్లను ఖరారు చేసుకోవడానికి 15 రోజుల సమయం ఇవ్వాలని

**సెప్టెంబర్‌లో జరగాల్సిన ఆసియా కప్ 2025 మరింత ఇబ్బందుల్లో పడింది. ఇప్పుడు టోర్నమెంట్ రద్దు అయ్యే అవకాశం ఉంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి, శ్రీలంక క్రికెట్ కీలక అడుగు వేసి జులై 24న ఢాకాలో జరగనున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకూడదని నిర్ణయించుకున్నాయి. టెలికాం ఆసియా స్పోర్ట్ నివేదిక ప్రకారం, ఈ ఆరు దేశాల టోర్నమెంట్ ప్రారంభానికి రెండు నెలల కన్నా తక్కువ సమయం మిగిలి ఉన్న సమయంలో రెండు బోర్డులు ఈ నిర్ణయం తీసుకున్నాయి. సమావేశం ప్రణాళిక ప్రకారం జరుగుతుందని ధృవీకరించినప్పటికీ, భారత్, శ్రీలంక లేకపోవడం ఈ టోర్నమెంట్ భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోంది.**



ఏసీసీ అధికారి ఒకరు తెలిపారు. ఏదైనా సభ్య దేశం స్వయంగా హాజరు కాకూడదనుకుంటే, వారు ఆన్‌లైన్‌లో పాల్గొనవచ్చు. కానీ సమావేశం ఢాకాలో మాత్రమే జరుగుతుంది. అయితే, భారత్, శ్రీలంక దీనిపై ఆసక్తి చూపలేదు. యాదృచ్ఛికంగా బీసీసీఐ, శ్రీలంక క్రికెట్ ఆగస్టులో పరిమిత ఓవర్ల సిరీస్‌ను నిర్వహించాలని యోచిస్తున్నాయి. "ఈ%బీసీసీఐకి మూడు-నాలుగు బోర్డుల నుంచి ప్రతిపాదనలు వచ్చాయని ఆ అధికారి తెలిపారు. మేం దానిని పరిశీలిస్తున్నాం. భారత జట్టు రెండు-మూడు నెలలు ఖాళీగా కూర్చోవాలని బోర్డు కోరుకోదు. ఆసియా కప్ ఆతిథ్య హక్కులను నిలుపుకోవాలని బీసీసీఐ భావిస్తున్నప్పటికీ, టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నమెంట్‌కు సన్నాహాలు ఖరారు చేసే ముందు ప్రభుత్వ ఆమోదం కోసం వేచి ఉంది. ఈ సంవత్సరం పాకిస్తాన్ హాకీ జట్టుకు ఆతిథ్యం ఇవ్వడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది, అయితే క్రికెట్ వేరే విషయం అని అధికారి తెలిపారు. ఏసీసీ శ్రద్ధ చూపకపోతే, బీసీసీఐ కూడా ఆసియా కప్ నుంచి వైదొలగవచ్చు.

# 'హనుమాన్' స్థాయిలో 'గదాధారి హనుమాన్' చిత్రం హిట్ అవుతుంది.. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో ప్రముఖ నిర్మాత సి. కళ్యాణ్

## 'గదాధారి హనుమాన్' సినిమా కచ్చితంగా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది.. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి

మైథలాజికల్ జానర్‌లో అత్యంత భారీ చిత్రంగా విరభ్ స్టూడియో బ్యానర్ మీద రేణుకా ప్రసాద్, బసవరాజ్ హురకడ్లి సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'గదాధారి హనుమాన్'. తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో తెరకెక్కించిన ఈ చిత్రంలో రవి కిరణ్ హీరోగా నటించారు. ఈ మూవీకి రోహిత్ కొల్లి దర్శకత్వం వహించారు. శుక్రవారం నాడు ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు ప్రముఖ నిర్మాత సి. కళ్యాణ్, రాజ్ కందుకూరి, డైరెక్టర్ సముద్ర వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో

సి. కళ్యాణ్ మాట్లాడుతూ .. ''హనుమాన్' సినిమాను నేనే ప్రారంభించాను. ప్రశాంత్ వర్మకి నాతోనే సినిమాను ప్రారంభించాలనే ఓ సెంటిమెంట్ ఉంటుంది. ఆ హనుమాన్ ఎలా హిట్ అయిందో.. ఈ 'గదాధారి హనుమాన్' కూడా అంతే స్థాయిలో హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. హనుమాన్‌ను నమ్ముకున్న వారంతా విజయాన్ని సాధిస్తారు. టీజర్ అద్భుతంగా ఉంది. తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో వస్తోన్న ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

రాజ్ కందుకూరి మాట్లాడుతూ .. ''గదాధారి హనుమాన్' టైటిల్ చాలా పాజిటివ్‌గా ఉంది. ఇలాంటి ఓ టైటిల్‌ను పెట్టుకుని సినిమా తీసిన



దర్శక, నిర్మాతలకు థాంక్స్. రవి కిరణ్ ఇది వరకే నాకు కథ చెప్పారు. క్లైమాక్స్ అద్భుతంగా ఉండబోతోంది. ఇలాంటి చిత్రాలు ఇప్పుడు ఎక్కువగా ఆడుతున్నాయి. సినిమాలో కంటెంట్ ఉంటే చిన్నదా? పెద్దదా? అన్న తేడాని ఆడియెన్స్ చూడటం లేదు. రవి కిరణ్ ఈ మూవీతో సూపర్ స్టార్ అవుతారనిపిస్తోంది. ఈ చిత్రం కచ్చితంగా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది' అని అన్నారు.

దర్శకుడు సముద్ర మాట్లాడుతూ .. ''గదాధారి హనుమాన్' ఈవెంట్‌కు విచ్చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. దర్శకుడు రోహిత్ నాకు మంచి మిత్రుడు. టీజర్ బాగుంది. రవి కిరణ్ ఈ చిత్రంతో మరోసారి పెద్ద విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

హీరో రవి కిరణ్ మాట్లాడుతూ .. 'మా కోసం వచ్చిన రాజ్ కందుకూరి గారికి థాంక్స్. ఈ చిత్రాన్ని ఇంత గొప్పగా నిర్మించిన మా నిర్మాతలు బసవరాజ్, రేణుకా ప్రసాద్ గారికి థాంక్స్. మొదట్లో ఈ సినిమాను చాలా చిన్నగా చేయాలని అనుకున్నాం. కానీ ఆ హనుమాన్ ఇచ్చిన సపోర్ట్, శక్తి వల్లే ఈ సినిమాను ఇంతటి స్థాయిలో తెరకెక్కించగలిగాం. క్లైమాక్స్ చాలా కాంప్లికేటెడ్‌గా ఉంటుంది. మా చిత్రంలో మ్యూజిక్, బీజీఎం, విజువల్స్ నెక్ట్స్ లెవెల్లో ఉంటాయి. నేను చిరంజీవికి పెద్ద అభిమానిని. ఆయనకు హనుమాన్ అంటే ఇష్టం. ఆ ఇద్దరి ఆశీస్సులు మా సినిమాపై ఉంటాయని భావిస్తున్నాను. ఈ చిత్రంలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. తారకాసుర చిత్రానికి కన్నడ, తెలుగులో మంచి ఆదరణ దక్కింది. ఇక ఇప్పుడు కూడా ఈ సినిమాను అదే విధంగా ఆదరిస్తారని కోరుకుంటున్నాను. కంటెంట్ స్ట్రాంగ్‌గా ఉంది కాబట్టే ఈ మూవీని తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ చేస్తున్నాం. చిన్న వాళ్ల నుంచి పెద్ద వాళ్ల వరకు మా సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది' అని అన్నారు.

నిర్మాత రేణుకా ప్రసాద్ మాట్లాడుతూ .. ''గదాధారి హనుమాన్' సినిమాను బసవరాజ్‌తో కలిసి నిర్మించాను. మా దర్శకుడు రోహిత్ కొల్లి సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. మాకు సపోర్ట్ చేసిన రవి కిరణ్‌కు థాంక్స్' అని అన్నారు.

నిర్మాత బసవరాజ్ హురకడ్లి మాట్లాడుతూ .. ''గదాధారి హనుమాన్' మూవీని రేణుకా ప్రసాద్ గారితో కలిసి నిర్మించడం ఆనందంగా ఉంది. మా దర్శకుడు రోహిత్ గారి విజన్‌కు తగ్గట్టుగా సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. ఆ హనుమంతుడి ఆశీస్సులతో ఈ చిత్రాన్ని అద్భుతంగా నిర్మించాం. కుటుంబ కథా చిత్రంగా ఈ ప్రాజెక్ట్ ఉంటుంది. రవి కిరణ్ అద్భుతంగా నటించారు. బీజీఎం నెక్ట్స్ లెవెల్లో ఉంటుంది. విజువల్ వండర్‌గా ఈ చిత్రం ఉంటుంది. ఈ సినిమా పట్ల మేం సంతోషంగా ఉన్నాం. ఆడియెన్స్ ముందుకు ఈ చిత్రాన్ని త్వరలోనే తీసుకు వస్తాం. మా టీజర్ అందరికీ నచ్చి ఉంటుందని భావిస్తున్నాను. మా కోసం వచ్చిన రాజ్ కందుకూరి గారికి థాంక్స్' అని అన్నారు.

దర్శకుడు రోహిత్ కొల్లి మాట్లాడుతూ .. ''గదాధారి హనుమాన్' సినిమాతో నేను మూడేళ్లు ప్రయాణం చేశాను. బసవ సర్‌తో ఈ జర్నీ ప్రారంభమైంది. అప్పుడు చాలా సింపుల్ కాన్సెప్ట్‌తో మూవీ అనుకున్నాం. కానీ మా రవి గారు జాయిన్ అవ్వడంతో స్పాన్ మారిపోయింది. అందుకే ఇప్పుడు ఇలా పాన్ ఇండియా స్థాయిలో మూవీని తీసుకు వస్తున్నాం. రవి కిరణ్ ఈ చిత్రంలో అన్ని రకాల ఎమోషన్స్‌ను అద్భుతంగా పండించారు. హర్షిత చక్కగా నటించారు. రేణుకా ప్రసాద్ గారు ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాలేదు. ఈ మూవీ గ్లింప్స్, టీజర్ ఇలా అన్నింట్లోనూ గదనే ఎక్కువగా చూపించాం. గద ఎంత పవర్ ఫుల్ అన్న దానిపై ఓ సీక్వెన్స్ కూడా మా చిత్రంలో అద్భుతంగా ఉంటుంది. మా కోసం వచ్చిన రాజ్ కందుకూరి గారికి, సి. కళ్యాణ్ గారికి, సముద్ర గారికి థాంక్స్. మా టీజర్ అందరికీ నచ్చి ఉంటుందని భావిస్తున్నాం. మా చిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు.



# సూపర్ స్టార్ రజనీకాంత్, కింగ్ నాగార్జున, లోకేష్ కనగరాజ్, సన్ పిక్చర్స్ కూలీ నుంచి పూజా హెగ్డే ది ఎక్స్‌ప్లోజివ్ స్పెషల్ నంబర్ మోనికా రిలీజ్

సూపర్ స్టార్ రజనీకాంత్, లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్ లో ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన క్రేజీ పాన్ ఇండియా యాక్షన్ మూవీ 'కూలీ'. కింగ్ నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్, ఫస్ట్ సింగిల్‌తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ సెకండ్ సింగిల్‌ను విడుదల చేశారు.

మోనికా అనే ఈ పాట ఎక్స్‌ప్లోజివ్ నెంబర్ గా అదర గొట్టింది. సముద్ర నేపథ్యంలో సెట్ చేయబడిన ఈ పాటలో పూజా హెగ్డే రెడ్ కలర్ డ్రెస్ లో, ప్రతి ఫ్రేమ్‌ను తన అద్భుతమైన మూవ్స్ తో కట్టిపడేసింది. ఆమెతో పాటు సౌబిన్ షాహిర్ కూడా కనిపించడం ట్రాక్‌కు ఫన్ ఎనర్జీ తీసుకువచ్చింది.

రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ మరో చార్ట్‌బస్టర్‌ను కంపోజ్ చేశారు. అనిరుధ్, శుభలక్ష్మి కలిసి హై ఎనర్జీతో పాడిన ఈ సాంగ్ లో అసల్ కోలార్ రాప్ ఫ్రెష్ నెస్ యాడ్ చేసింది.

కూలీ మూవీలో అమీర్ ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్ వంటి పవర్‌హౌస్ స్టార్స్ నటించారు. నిర్మాత కళానిధి మారన్ నిర్మాణంలో కూలీలో టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. సినిమాటోగ్రఫీ గిరీష్ గంగాధరన్, ఎడిటింగ్ ఫిలోమిన్ రాజ్.

ఆగస్టు 14న గ్రాండ్ పాన్-ఇండియా విడుదలకు సిద్ధంగా ఉన్న ఈ చిత్రం హాలీడే వీకెండ్ కి పర్ఫెక్ట్ టైం. ఈ సినిమా డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ఆసియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్ గా విడుదల కానుంది.

# కేవీఎన్ ప్రొడక్షన్ అధినేత వెంకట్‌కి సినిమా పట్ల ఎంతో ప్యాషన్ ఉంది కాబట్టే 'కేడీ ది డెవిల్' చిత్రాన్ని ఇంత గొప్పగా నిర్మించారు: టీజర్ లాంచ్ ఈవెంట్‌లో సంజయ్ దత్

## 'కేడీ ది డెవిల్' చిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది.. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో ధృవ సర్జా

కన్నడ యాక్షన్ ప్రిన్స్ ధృవ సర్జా హీరోగా కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నిర్మాత వెంకట్ కె. నారాయణ అత్యంత భారీ ఎత్తున నిర్మించిన చిత్రం 'కేడీ ది డెవిల్'. ఈ సినిమాను ప్రేమ్ తెరకెక్కించారు. ఈ మూవీలో ధృవ సర్జాకు జోడిగా రీష్మా నానయ్య నటించారు. ఇక ఈ ప్రాజెక్ట్‌లో సంజయ్ దత్, శిల్పా శెట్టి, నోరా ఫతేహి వంటి వారంతా ముఖ్య పాత్రల్ని పోషించారు. గురువారం నాడు ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో..

సంజయ్ దత్ మాట్లాడుతూ .. 'హైదరాబాద్‌తో నాకు ఎంతో అనుబంధం ఉంది. ఇక్కడ ఎంతో మందితో కలిసి పని చేశాను. మరీ ముఖ్యంగా నాకు హైదరాబాద్ ఫుడ్ అంటే చాలా ఇష్టం. నేను ప్రభాస్ రాజా సాబ్ సినిమాకు పని చేస్తున్నాను. అక్కడే తెలుగు నేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాను. నాకు తెలుగులో చిరంజీవి గారంటే చాలా ఇష్టం. కేవీఎన్ ప్రొడక్షన్స్ వెంకీ సర్, సుప్రిత్‌లకు సినిమా పట్ల ఎంతో ప్యాషన్ ఉంది. అందుకే ఇలాంటి మూవీని ఇంత గొప్పగా నిర్మించగలిగారు. డైరెక్టర్ ప్రేమ్ చాలా మంచి వ్యక్తి. ఆయన ఎంతో ఒదిగి ఉంటారు. రీష్మా చాలా చక్కగా నటించారు. ధృవ్ నా తమ్ముడు లాంటివారు. ధృవ చాలా ఎత్తుకు ఎదగాలని కోరుకుంటున్నాను. శిల్పా శెట్టితో ఎప్పుడు పని చేసినా అదే ఎనర్జీ ఉంటుంది. మా సినిమాను అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

ధృవ సర్జా మాట్లాడుతూ .. ''కేడీ' కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా కెమెరామెన్ విలియం, మా నిర్మాత వెంకట్, సుప్రిత్, మ్యూజిక్ డైరెక్టర్ అర్జున్ అందరికీ ధన్యవాదాలు. నాకు సంజయ్ దత్ గారు అంటే ఎంతో ఇష్టం. ఆయనతో పని చేయడం ఆనందంగా ఉంది. శిల్పా శెట్టి వంటి యాక్టర్లతో పని చేయడం ఎప్పుడూ సంతోషంగానే ఉంటుంది. సెట్స్ మీద ఆమె మా యాక్టింగ్‌ను కరెక్ట్ చేస్తుంటారు. రీష్మా మంచి నటి. మా మూవీ త్వరలోనే రాబోతోంది. అందరూ చూడండి. అందరికీ నచ్చుతుంది' అని అన్నారు.

దర్శకుడు ప్రేమ్ మాట్లాడుతూ .. ''కేడీ ది డెవిల్' టీజర్‌కు వస్తున్న రెస్పాన్స్ చూస్తే నాకు మాటలు రావడం లేదు. నాకు కన్నడ మాత్రమే వచ్చు. తెలుగు అర్థం అవుతుంది. కానీ మాట్లాడటానికి రాదు. జోగి అని నేను కన్నడలో తీస్తే తెలుగులో ఇక్కడ యోగి అంటూ చేశారు. కానీ అప్పుడు రీమేక్ చేయమని అడిగారు. కానీ నాకు భాష తెలీదు కదా అని చేయలేను అని చెప్పాను. నేను తెలుగులో ఎక్కువగా చిత్రాలు చూస్తుంటాను. చిరంజీవి గారి ఇంటికి తరుచుగా వెళ్తుంటాం. ఇప్పుడు నేను 'కేడీ' చిత్రంతో రాబోతోన్నాను. టీజర్ ఆల్రెడీ అందరినీ ఆకట్టుకుంటోంది. నా ఫ్రెండ్, ఫ్యామిలీ పర్సన్ ధృవ సర్జా నాకు ఈ ప్రయాణంలో అండగా నిలిచారు. కాళిదాసు పాత్రలో ఎంతో ఎమోషన్ ఉంటుంది. ధృవ ఈ కారెక్టర్‌ను అద్భుతంగా పోషించారు. ఈ పాత్రను ఒప్పుకున్న సంజూ బాబాకి థాంక్స్. నేను ఆయనకు చాలా పెద్ద అభిమానిని. చిత్రీకరణ సమయంలో శిల్పా శెట్టి గారు ఎంతో సహకరించారు. రీష్మా టాలెంటెడ్ వ్యక్తి. ఈ మూవీ ఆడియెన్స్ రైట్స్‌లో రికార్డులు క్రియేట్ చేసింది. అందరికీ ఈ చిత్రం నచ్చుతుందని



భావిస్తున్నా' అని అన్నారు.

శిల్పా శెట్టి మాట్లాడుతూ .. 'హిందీలో కాకుండా నేను మొదటగా తెలుగులో సినిమాను చేశాను. సాహసవీరుడు సాగర కన్య అని సినిమాను చేశాను. అప్పటి నుంచి ఇప్పటి వరకు తెలుగు వారు నాపై అదే ప్రేమను చూపిస్తున్నారు. సత్యవతి పాత్రను నాకు ఇచ్చిన డైరెక్టర్ ప్రేమ్ గారికి థాంక్స్. కేవీఎన్ వెంకట్ గారికి సినిమా పట్ల చాలా ప్యాషన్ ఉంది. ధృవ, రీష్మాలతో పని చేయడం సంతోషంగా ఉంది. సంజయ్ దత్ గారితో నేను చేసిన ప్రతీ సినిమా హిట్ అయింది. అదే ట్రెండ్ ఇప్పుడు కంటిన్యూ అవుతుందని భావిస్తున్నాను. ఈ చిత్రం అందరినీ ఆకట్టుకుంటుందని భావిస్తున్నాను. ఈ చిత్రంలో అన్ని కమర్షియల్ అంశాలున్నాయి. ఈ మూవీని ప్రేమ్.. ఎంతో ప్రేమతో తెరకెక్కించారు' అని అన్నారు.

రీష్మా నానయ్య మాట్లాడుతూ .. 'నేను మొదటి సారిగా యూఐ ప్రమోషన్‌కు ఇక్కడకు వచ్చాను. మళ్లీ ఇప్పుడు కేడీ మూవీ కోసం వచ్చాను. మీ అందరికీ టీజర్ నచ్చిందని భావిస్తున్నాను. ఈ మూవీ నాకెంతో ప్రత్యేకం. ఈ చిత్రంలో అన్ని పాత్రలు డిఫరెంట్‌గా, యూనిక్‌గా ఉంటుంది. చాలా కొత్త సబ్జెక్ట్‌తో ఈ చిత్రం రాబోతోంది. ఇంత భారీ క్యాస్టింగ్‌తో వచ్చిన చిత్రంలో నాకు అవకాశం ఇచ్చిన ప్రేమ్ గారికి థాంక్స్. అక్షిత మేడం, ప్రేమ్ సర్‌లు నన్ను ఇండస్ట్రీకి పరిచయం చేశారు. వాళ్లే నా గురువులు. సంజయ్ దత్ గారు చాలా మంచి వ్యక్తి. మనం చెప్పేవన్నీ ఆయన ఓపికతో వింటారు. శిల్పా శెట్టి మేడం సెట్స్ మీదకు ఓ ఎనర్జీని తీసుకు వచ్చేవారు. ఆమెను చూసి నేను ఎంతో నేర్చుకున్నాను. ధృవ సర్‌తో కలిసి పని చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయన తోటి ఆర్టిస్టుల్ని ఎంతో ఎంకరేజ్ చేస్తుంటారు. కేవీఎన్ లాంటి భారీ సంస్థలో పని చేయడం ఆనందంగా ఉంది. మా చిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు.

కేవీఎన్ ప్రొడక్షన్ బిజినెస్ హెడ్ సుప్రిత్ మాట్లాడుతూ .. 'ముంబైలో టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. ఇంత మంచి మాస్ టీజర్‌ను ఇచ్చిన ప్రేమ్ గారికి థాంక్స్. రేపు కొచ్చి, బెంగళూరు, చెన్నైలో ఈవెంట్లు ప్లాన్ చేశాం. ఎంతో బిజీగా ఉన్నా కూడా మాతో పాటుగా వస్తున్న సంజయ్ దత్ గారికి థాంక్స్. టీజర్‌లో ధృవ సర్ చేసింది చాలా తక్కువ. తెరపై ఆయన అదరగొట్టేస్తారు. మాకు ఈ అవకాశం ఇచ్చిన మా నిర్మాత వెంకట్ గారికి థాంక్స్' అని అన్నారు.

నటీనటులు : ధృవ సర్జా, రీష్మా నానయ్య, వి రవిచంద్రన్, రమేష్ అరవింద్, సంజయ్ దత్, శిల్పా శెట్టి, నోరా ఫతేహి, యష్ శెట్టి తదితరులు

టెక్నికల్ టీం
బ్యానర్: కెవిఎన్ ప్రొడక్షన్స్
నిర్మాత: కెవిఎన్
దర్శకుడు: ప్రేమ్
హెడ్-బిజినెస్ & కార్యకలాపాలు: సుప్రిత్
DOP: విలియం డేవిడ్
సంగీత దర్శకుడు: అర్జున్ జన్య
ఆర్ట్ డైరెక్టర్: మోహన్ బి కేరె
డైలాగ్స్: క్రాంతి కుమార్
పీఆర్వో : వంశీ కాకా



# ఆకట్టుకుంటున్న 'VISA - వింటారా సరదాగా' ఫస్ట్ లుక్

## జూలై 12న టైటిల్ టీజర్ విడుదల

ఒక వైపు అగ్ర కథానాయకులతో భారీ చిత్రాలు చేస్తూనే, మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వైవిధ్యమైన చిత్రాలను నిర్మిస్తోంది ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. సితార సంస్థ నుంచి వస్తున్న మరో విభిన్న చిత్రం 'VISA – వింటారా సరదాగా'.

'VISA – వింటారా సరదాగా' ఫస్ట్ లుక్ తాజాగా విడుదలైంది. వినోదం, ప్రేమ, భావోద్వేగాలతో నిండిన ఓ సరికొత్త యూత్‌ఫుల్ రైడ్‌ను వాగ్దానం చేస్తున్నట్టుగా ఈ ఫస్ట్ లుక్ ఉంది. అమెరికా నేపథ్యంలో సాగే ఈ చిత్రం.. విదేశాలలో చదువుతున్న భారతీయ విద్యార్థుల జీవితాలను, వారి కలలను, సందిగ్ధతలను, స్నేహాలను మరియు మధుర క్షణాలను ప్రేక్షకుల మనసుకి తాకేలా చూపించనుంది.

యువత మెచ్చేలా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి నూతన దర్శకుడు ఉద్భవ్ దర్శకత్వం వహిస్తున్నారు. అశోక్ గల్లా, శ్రీ గౌరీ ప్రియ, రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

ఈ చిత్రం విదేశాల్లోని విద్యార్థి జీవితంలోని ఎత్తుపల్లాలను ప్రతిబింబిస్తుంది. చదువు, సాంస్కృతిక మార్పులు, ప్రేమ, భావోద్వేగం ఇలా ప్రతి అంశాన్ని స్పృజిస్తూ ఈ తరానికి నచ్చేలా పూర్తి వినోదాత్మకంగా ఉంటుంది.

హృద్యమైన కథతో రూపొందుతోన్న ఈ యూత్‌ఫుల్ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.

'VISA – వింటారా సరదాగా' ప్రపంచంలోకి ప్రేక్షకులకు తీసుకెళ్లేలా ఈ చిత్రం యొక్క టీజర్ జూలై 12న ఉదయం 10:53 గంటలకు విడుదల కానుంది. ఈ చిత్రంలో కడుపుబ్బా నవ్వించే హాస్యంతో పాటు, హృదయాన్ని హత్తుకునే డ్రామా ఉంటుందని.. ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని నిర్మాతలు తెలిపారు.

# రామ్ పోతినేని, ఉపేంద్ర, మహేష్ బాబు పి, మైత్రి మూవీ మేకర్స్ 'ఆంధ్రా కింగ్ తాలూకా' నెల రోజులు పాటు జరిగే కీలకమైన షూటింగ్ షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభం



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా, మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న 'ఆంధ్రా కింగ్ తాలూకా' సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది.నెల రోజుల కొత్త షూటింగ్ షెడ్యూల్ ఈరోజు హైదరాబాద్‌లో నిర్మించిన సెట్‌లో ప్రారంభమైంది. ప్రస్తుతం, రామ్, భాగ్యశ్రీ బోర్సే పై ప్రేమ సన్నివేశాలను నైట్ బ్యాక్ డ్రాప్ లో చిత్రీకరిస్తున్నారు. ఈ నైట్ షెడ్యూల్ 10 రోజుల పాటు కొనసాగుతుంది. ఆ తర్వాత క్లైమాక్స్, ఇతర కీలక సన్నివేశాలను చిత్రీకరించడానికి టీం20 రోజులు డే టైంకి షూటింగ్ షిఫ్ట్ అవుతుంది. ఈ చివరి షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ పూర్తవుతుంది.

ఈ సినిమాలో కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సినిమాపై అంచనాలని పెంచింది. టాప్ టెక్నిషియన్స్ తో ఈ ప్రాజెక్ట్ అత్యున్నత స్థాయి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. సిద్ధార్థ నుని సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. వివేక్-మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా. ఆంధ్రా కింగ్ తాలూకా షూటింగ్ పూర్తయిన తర్వాత మేకర్స్ ప్రమోషన్స్ జోరుని మరింతగా పెంచనున్నారు.

# ఈ నెల 14న " K-ర్యాంప్" నుంచి 'ది రిచెస్ట్ చిల్లర్ గయ్' గ్లింప్స్ రిలీజ్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా " K-ర్యాంప్". కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న 11వ చిత్రమిది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. " K-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఓ స్పెషల్ వీడియోతో " K-ర్యాంప్" సినిమా నుంచి 'రిచెస్ట్ చిల్లర్ గయ్' గ్లింప్స్ రిలీజ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ నెల 14న ఈ గ్లింప్స్ రిలీజ్ చేయబోతున్నారు. కొచ్చి పోర్ట్ లొకేషన్ లో కిరణ్ అబ్బవరం, దర్శకుడు జైన్స్ నాని మధ్య సరదా సంభాషణతో రూపొందించిన ఈ అనౌన్స్ మెంట్ వీడియో ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకున్న "K-ర్యాంప్" మూవీ దీపావళికి గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.




Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756